## ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలి

2లో

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 13, జులై 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

- దళితుల భూములపై దౌర్జన్యం...
- పెట్రేగిన టిఆర్ఎస్ నాయకుడు అరాచకాలు
- సర్వేనెంబర్ ఒకచోట, ఆక్రమించిన భూమి మరొక చోట
- తప్పుడు పత్రాలతో పాస్ పుస్తకాలు.హో
- రెవెన్యూ అధికారులు సర్వే చేసి చెప్పిన
- దౌర్జన్యం చేస్తున్నాడని బాధితులు ఆవేద
- భూమిని కోల్పోతే చావే శరణ్యం మంటున దళితులు..
- అధికారులే మాభూమి ఇప్పించాలంటున్న బాధితులు



# కన్నుబడితే కబ్జానే..

గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ నాయకులు చేసిన భూ కబ్జాలకు, ఆరాచకాలు అంతులేకుండా పోయింది. ఎక్కడైనా సరే కాళీ స్థలం ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు లేకుండా అగ్రిమెంట్లపై ఎవరైనా రైతులు ఉంటే అలాంటి భూమిపై వెంటనే కన్నేసి తప్పుడు డాక్యుమెంట్లతో పాస్ పుస్తకాలు సృష్టిస్తూ అడ్డొచ్చిన రెవెన్యూ పోలీస్ అధికారులకు డబ్బులు వెదజల్లి అధికార యంత్రంగానే చెప్ప చేతల్లో పెట్టుకొని దళితుల భూములను దర్జాగా కబ్జా చేసి చక్రం తిప్పుతు గ్రామంలో చలామనవుతున్న ఓ టిఆర్ఎస్ నాయకుడు భాగవతం వెలుగులోనికి వచ్చింది. ఆ నాయకుడు ఫోన్ చేస్తే పోలీస్ పై అధికారులు వెంటనే కింద స్థాయి అధికారులకు ఫోన్ చేసి నాకు అడ్డు వచ్చిన ఎవరినైనా సరే లోపల వేస్తారని బెదిరిస్తూన పరిస్థితులు లేకపోలేదు వివరాలు ఇలా ఉన్నాయి.



చింతకాని సూర్య మేజర్ న్యూస్

2లో



## స్తంభాద్రి ఆసుపత్రిలో బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్స విజయవంతం

ఖమ్మం (సూర్య బ్యూరో) : ఖమ్మం నగరంలో నెహ్రూ నగర్ లో గల స్థంబాద్రి హాస్పిటల్ లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 85 సంవత్సరాల మహిళలకు బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు న్యూరో సర్జన్ డాక్టర్ గట్టినేని సురేష్ కుమార్ తెలిపారు. వరంగల్ జిల్లాకు చెందిన లక్ష్మీ అనే పేషంట్ ఫిట్స్ తో అపస్మారక స్థితిలో స్తంభాద్రి హాస్పిటల్ కి వచ్చారని దీంతో డాక్టర్లు పరీక్షించి స్కానింగ్ నిర్వహించిన పిదప మెదడులో గడ్డ 6ఐ6 సైజులో ఉందని గుర్తించారు. వీరిని మెడికల్ పరిభాషలో స్ఫిరాయిడ్ వింగ్ మెయిజోమో అంటారని తెలిపారు. ఇలాంటి ఆపరేషన్ లు హై రిస్క్, ఎక్కువ ఖర్చుతో కూడుకున్నవని ఇలాంటి సర్జరీలు ఎక్కువ హైదరాబాదులో చేస్తారని కానీ తక్కువ ఖర్చుతో ఖమ్మంలోని సంబాద్రి హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు గతంలో కూడా ఏ రిస్క్ తో కూడిన ఆపరేషన్లు బ్రెయిన్ ట్యూమర్ శాస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ విజయవంతంగా ముగియడంతో పేషంట్ సంతోషంగా, ఆరోగ్యంగా వెళ్లారని తెలిపారు

## డ్రోన్ పరికరాల ఏర్పాటుకు స్థలని పరిశీలించిన అధికారులు



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో రేమిడిచర్ల గ్రామం లో డ్రోన్ లు తయారీ కంపెనీ ఏర్పాటుకు స్థలాన్ని ఏవియేషన్ అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ ముజిమ్మి ల్ ఖాన్ సర్వే నెంబరు 372 లో పారిశ్రామిక వాడ కు కేటాయించిన 53.18 గుంటల ప్రభుత్వ భూమిని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ డ్రోన్ పరీక్ష కేంద్ర స్థలం అప్పగింతకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గణేష్,తహసీల్దార్ ఎం.ఉషా శారదా, ఆర్ఐ లు రవికుమార్,రాజశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ,బండారు నరసింహారావు,కంచర్ల వెంకట నరసయ్య,రాజీవ్ గాంధీ, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు నూతక్కి నరసింహారావు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఎస్టీ కమిషన్ పనిచేస్తుంది

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్



2లో

## ఆశ్రమ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలి

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్



2లో

# గిరిజనుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఎస్టీ కమిషన్ పనిచేస్తుంది

**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** గిరిజనుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఎస్టీ కమిషన్ పనిచేస్తుందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి గిరిజనుల కోసం అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ, మహిళా–శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, వైద్య, ఆరోగ్య, పోలీస్, మిషన్ భగీరథ, ఎస్టీ సబ్ ప్లాన్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ, గిరిజన సంక్షేమం, అభివృద్ధి కోసం అధికారులు కృషి చేయాలన్నారు. గిరిజన హాస్టళ్లను గురుకులాలుగా మార్చి, సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎస్సి, ఎస్టీ విద్యార్థులు అడిగిన చోట్ల, ప్రవేశ పరీక్షలతో సంబంధం లేకుండా సీట్లు కేటాయించాలన్నారు. డా. అంబెడ్కర్ ఓవర్సీస్ విద్యా పథకం అమలుపై పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ట్రైకార్ పథక లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. పోడు పట్టాలపై విషయమై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కొన్నిచోట్ల పోడు సాగు చేస్తున్న పట్టాలు లేవని, పరిశీలించి న్యాయం చేయాలన్నారు. అంగన్వాడీ లకు భవనాలు, వసతులు కల్పించాలన్నారు. గిరిజన వికాసంపై గిరిజనుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రంగా ఉంచే స్వీపర్లు లేరని, క్లినింగ్, నిర్వహణకై చర్యలు తీసుకోవాలని అన్నారు. భూసార పరీక్షల వివరాలు సమర్పించాలన్నారు. గిరిజనుల కేసులపై వెంటనే స్పందించాలన్నారు. సింగరేణి, ఏన్కూరు మండలాల్లో మిషన్ భగీరథ పనులు చేపట్టిన వారికి బిల్లులు రాలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద ఎన్ని నిధులు మంజూరు అయినది, ఖర్చు, మిగులుపై పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. గిరిజన భవన్ నిర్వహణ చేపట్టి, వాడుకలో తేవాలన్నారు. తండాలు, గ్రామ పంచాయతీ గా మారిన చోట, భవనాలు నిర్మించాలని, ఉపాధిహామీ సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టాలన్నారు. గిరిజనుల సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కమీషన్ సభ్యులు తెలిపారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వివిధ శాఖల ద్వారా గిరిజన సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు జరుగుతుందన్నారు. ఆర్వోఎఫార్ క్రింద 2022 లో క్రొత్త దరఖాస్తులు స్వీకరించి 6589 మందికి 13 వేల ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చామన్నారు. ఎకో టూరిజంలో గిరిజనులకే ఉపాధి కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. గిరివికాసం క్రింద 318 బోర్లు, అవసరమైన చోట్ల విద్యుత్ లైన్లు, మంజూరు చేశామన్నారు. జిల్లాలో 4800 మంది ఎస్టీ లకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. 24647 మంది గిరిజనులకు ప్రతినెలా రూ. 6.85 కోట్ల చేయూత పెన్షన్లు అందిస్తున్నామన్నారు. 18202 మంది గిరిజనులకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కు రూ. 21.86 కోట్లు ఇచ్చామన్నారు. ఉపాధి హామీ క్రింద గత సంవత్సరం రూ. 26.57 కోట్లు వేజ్ పేమెంట్ క్రింద గిరిజన కుటుంబాలకు అందజేశామన్నారు. జిల్లాలో 1216 పాఠశాలల్లో 60380 మంది విద్యార్థులు ఉండగా, ఇందులో 19181 మంది గిరిజన విద్యార్థులు ఉన్నారని, 4346 మంది ఉపాధ్యాయులు ఉండగా, 669 గిరిజన ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిపారు. పిల్లలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, బోధన ఉచితంగా అందిస్తున్నామన్నారు. అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ద్వారా బోధన జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 59500 మంది గిరిజన రైతులు ఉన్నట్లు, వారందరికీ పథకాల లబ్ధి అందిస్తున్నట్లు ఆయన అన్నారు. పోలీస్ శాఖ ద్వారా 11 ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా, 6 కేసుల్లో విచారణ పూర్తి చేసినట్లు, మిగిలినవి విచారణలో ఉన్నట్లు తెలిపారు. 2020 నుండి ఇప్పటి వరకు 121 కేసుల్లో పరిహారం అందించినట్లు కలెక్టర్ అన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కి వేగంగా పథకాలు అమలుచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విజ్ఞాపణలు





తీసుకొని వచ్చిన వారినుండి, విజ్ఞాపణలు తీసుకొని, సంబంధిత అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని కమీషన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి నరేశ్ కుమార్, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుబడితే కబ్జానే..

**మొదటి పేజీ తరువాయి**



నేరడ గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన పెరిక వెంకయ్య, నాగయ్య ,ముత్తయ్య, వెంకటేశ్వర్లు. అనే నలుగురు అన్నదమ్ములకు 356/1 సర్వే నెంబర్లు లో నాలుగు ఎకరాల భూమి తౌలుపునూరి సత్యనారాయణ అనే పట్టాదారు నుండి కొనుగోలు చేసేమన్నారు. అదే సర్వే నెంబర్లులో రెండు ఎకరాల భూమి శ్రీధర్ కేశవరావు అనే పట్టాదారు నుండి మా తాత పెరిక మదర్ కొనుగోలు చేస్తే మేము దానిని వారసత్వంగా అనుభవిస్తూ వస్తున్నామని తెలిపారు. అటువంటి భూమిపై నేరడ గ్రామానికి చెందిన ఆలస్యం శంకర్రావు తన భార్య చైతన్య తల్లి లక్ష్మీ పేరుతో తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి 346, 347 సర్వే నెంబర్లలో1.20 కుంటలు భూమిని ఆక్రమించాడని బాధితులు తెలిపారు. ఆయన సృష్టించిన తప్పుడు పత్రాలతోహాఉన్న సర్వే నెంబర్లు గల భూమి ఒక చోట ఉంటే దళితులమైన మా భూమి 356/1,357/అ/2 సర్వే నెంబర్ లో ఉన్న భూములు లోకి వచ్చి మాది ఎకరం భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకొని ఫెన్సింగ్ వేసి పామాయిల్ మొక్కలు నాటాడని బాధితులు వాపోతున్నారు. ఆ భూమి అతనిది కాకపోయినా కిరాయి రౌడీలను తీసుకొని వచ్చి మద్యం, డబ్బు ఇచ్చి ఈ భూమి జోలికొస్తే చంపేస్తానని బెదిరిస్తున్నాడని దళితులమైన మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేసి చంపుతానని బెదిరిస్తున్నాడన్నారు. ఇలా దౌర్జన్యం చేస్తున్నాడని మాకున్న ఆధారాలతో గత ఆరు నెలల క్రితం రెవిన్యూ అధికారులకు సర్వే



చేయించుకునేందుకు దరఖాస్తు చేసుకోనుగా వారు వచ్చి మా భూమిని సర్వే చేసి మ్యాప్ గీసి ఇచ్చారు. ఆ మ్యాప్ ఆధారంగా అతని భూమి అక్కడ లేదని తేల్చారు. రెవెన్యూ అధికారులు పోలీస్ అధికారులకు తెలపగా పోలీస్ అధికారులు వచ్చి దళితులు భూములు జోలికి పోవద్దని హెచ్చరించారు. కానీ గత ఎస్సై ఉన్నప్పుడు ఏమి మాట్లాడకుండా మా జోలికి, మా భూములు జోలికి పోము అని చెప్పి ఎస్సై ట్రాన్స్ఫర్ అయిపోగానే కొత్త ఎస్సే రాగానే మరల మట్టి తోలి మొక్కలు నాటాడని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూములు జోలికి రాకుండా చేయాలని రెవెన్యూ పోలీస్ అధికారులు బాధితులు వేడుకుంటున్నారు లేదంటే మాకు సావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అలాంటి అరాచక వాది నుండి మా పొలాలు మాకు ఇప్పించాలని రెవెన్యూ అధికారులు కోరుతున్నారు.



# ఆశ్రమ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలి

**జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్**





**ఖమ్మం, సూర్య బ్యూరో జూలై 12:** ఆశ్రమ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు తనిఖీ చేశారు. డార్మెటరీ, డైనింగ్, కిచెన్, టాయిలెట్లు పరిశీలించారు. 432 మంది విద్యార్థినులకు వసతికి భవనం సరిపోవడం లేదని, అదనపు గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కిచెన్ లో స్టీమ్ తదితర వస్తువులు పనిచేయక ఉండడం చూసి, వెంటనే మరమ్మత్తులు చేపట్టి, వినియోగం లోకి తేవాలన్నారు. త్రాగునీటి ఆర్వో ప్లాంట్ విషయమై మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణం పూర్తయి, వాడకంలో లేని టాయిలెట్ బ్లాక్ విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశుభ్రతను పాటించాలని, పాఠశాల లోపల, ఆవరణలో నీరు నిల్వకుండా చూడాలని, వర్షాకాలం దోమల నియంత్రణకు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. విద్యార్థినులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం, బోధన గురించి అడిగారు. పిఇటి, తెలుగు ఉపాధ్యాయులు లేరని బాలికలు తెలుపగా వెంటనే చర్యలు తీసుకోవాలని కమీషన్ సభ్యులు అన్నారు. చదువు ప్రాముఖ్యత వివరిస్తూ, చదువుపై దృష్టి పెట్టాలని, చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ట్రైకార్ నోడల్ అధికారి శంకర్ రావు, సహాయ గిరిజన సంక్షేమ అధికారి జహీరోద్దీన్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ డిఇ రాజు, వార్డెన్ రమా కుమారి, అధికారులు పాల్గొన్నారు.

# ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, సూర్య బ్యూరో జూలై 12:** ఆగస్టు 3 లోగా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇంటింటా ఇన్నోవేటర్ 2024 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రాం కోసం దరఖాస్తులను స్వీకరిస్తుందని, అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ఆవిష్కర్తల సాధికారతపై దృష్టి సారించి 33 జిల్లాలు అన్నిటిని కవర్ చేయాలని, మూడు వేలకు పైగా ఎక్కువ గ్రామ పంచాయతీలతో నిమగ్నం కావాలని, కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధా నించాలని ఇంటింటా ఇన్నోవేటర్ 2024 లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం కొత్తగా జిల్లాకు ఒకరు చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి నియమిస్తుందని, ఇన్నోవేషన్ మిత్రులుగా జూలై నుంచి సెప్టెంబర్ వరకు సమన్వయకర్తలుగా పని చేసి జిల్లా అధికారులు, పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ ప్రజలతో, విభిన్న వాటాదారులతో నిమగ్నం అవడంలో కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ, విద్యార్థుల, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు , సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలలో ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు (హైరిజల్యూషన్), ఆవిష్కరణ విధులను ప్రదర్శించే రెండు వీడియోలు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయస్సు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను వెంటనే 9100678543 కి వాట్సాప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 3 ఆగస్ట్ అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత ప్రతి జిల్లా నుంచి ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా కోఆర్డినేటర్ జి. రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయి మందిరంలో గురుపౌర్ణమి ఉత్సవాలు ప్రారంభం





## బాబా వారికి ఆవు పెరుగుతూ నెయ్యితో అభిషేకాలు

## మందిరంలో విష్ణు సహస్రనామ పారాయణం

**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరా లోని సాయి మందిరం లో గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి ఈనెల 21 వరకు మందిరంలో ఉత్సవాలు జరగనుండగా మొదటి రోజున మీ సాయినాదుని సుప్రభా%ఎ%తంతో మొదలై శత చిద్రాభిషేకం పాలాభిషేకం పూజగోపూజ మాల రధారణ ప్రారంభం అఖండ దీప స్థాపన లక్ష్మీ గణపతి హోమం సాయి హోమం సాయి చాలీసా గోవింద నామాలతోకార్యక్రమాలు నిర్వహించారు. రెండో రోజు భక్తులచే ఐశ్వర్యం సిద్ధి కొరకు బాబా వారికి ఆవు పెరుగుతూ అభిషేకం నిర్వహించారు 12వ తేదీ నుండి ప్రతిరోజుపూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రంగుపట్ల ప్రసాద్ శర్మ తాటికొండల ఆదిత్య అనంతరామ శర్మ ఆశిష్ పాండే తెలిపారు. బాబా వారికి ప్రతిరోజు అభిషేకాలు షిరిడి సాయి నక్షత్రం మాలిక ఆవు నెయ్యితో తేన తో బాబా గారి అభిషేకం రుద్రాభిషేకాలు దత్త హోమం బాబా వారికి అన్నాభిషేకం గురు పౌర్ణమి నాడు పంచామృత సహిత పండరసాలు వివిధ నదీ జలాలతో స్వామివారికి అభిషేకం బాబా వారి ఉత్సవ విగ్రహామునకు భక్తులచే పాలాభిషేకం బాబా వారి లడ్డు వేలం పాట పౌర్ణమి నాడు మహా అన్నదాన నిర్వహిస్తున్నామని తెలిపారు. 22 సోమవారం ఆషాడ బహుళ పాడ్యమి పంచామృత అభిషేకం స్వామివారికి 108 కల శాలతో అభిషేకం మహా పూర్ణహుతి శ్రీ శిరిడి సాయి మాలధారణ దీక్షల తీసుకున్న భక్తులు మాల దీక్షా విసర్జన పండితుల ఆశీర్వచనం తీర్ధ ప్రసాదాలు ఉంటాయని తెలిపారు. సాయి మణికంఠ భక్త బృందం శ్రీరామ భజన మండలి వారిచే సాయిబాబా వారి ఏకనామ పారాయణం ప్రతి గురువారం భజన కార్యక్రమం మరియు నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీ సాయి వాసవి మహిళా భజన బృందం వారిచే విష్ణు సహస్రనామ పారాయణం ఉంటాయని తెలిపారు. భక్తిశ్రద్ధలతో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోసు నల్లమోతు వెంకటేశ్వర్రావు మాదినేని దుర్గ ప్రసాద్ మిద్దె సుబ్బారావు తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన వేడుకలు ప్రారంభమయ్యాయి.

# లక్ష్మీనారాయణ మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటు.. పోటు ప్రసాద్



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ పార్టీ యువ నాయకులు గుణగంటి. వెంకట లక్ష్మీనారాయణ లేని లోటు ఎవ్వరు తీర్చలేరని ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి లోటని ఆపార్టీ జిల్లా కార్యదర్శి పోటు.ప్రసాద్ అభిప్రాయ పడ్డారు. మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు మాజీ ఎంపీటీసీ ప్రస్తుత గోపవరం సొసైటీ డైరెక్టర్ కామ్రేడ్ గుణగంటి వెంకటలక్ష్మినారాయణ గురువారం రాత్రి అనారోగ్య కారణం వల్ల మృతి చెందారు.విషయం తెలుసుకున్న జిల్లాపార్టీ,మండల నాయకులు అమ్మపాలెం గ్రామానికి చేరుకుని లక్ష్మీనారాయణ భౌతిక కాయానికి సందర్శించి పార్టీ జెండా కప్పిజోహార్లు అర్పించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.చిన్న వయసులో ప్రజల మన్నలను పొంది సిపిఐ పార్టీగ్రామకారదర్శిగా,ఎంపీటీసీగా ప్రస్తుతం గోపవరం సొసైటీ డైరెక్టర్ గా పనిచేశారని గుర్తుచేశారు.పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి ప్రజల హృదయాలలో నిలిచిన అతి పిన్న వయస్సున్న వ్యక్తి లక్ష్మీనారాయణని అన్నారు. పార్టీ పట్ల నిస్వార్థంతో క్రమశిక్షణ గా ఉంటూ అందరితో కలిసి పనిచేసి పార్టీలో తన పాత్రను పోషించారని పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన లక్ష్మీనారాయణ లాంటి భవిష్యత్తు ఉన్న నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు.తన భార్య సరోజిని ఇద్దరు ఆడ పిల్లలు రితిక,సాధిక లకు పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని తెలుపుతూ కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాప సానుభూతి తెలియజేశారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రబాబు, జమ్మల జతేందర్ రెడ్డి ,తోట రామాంజనేయులు, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, సిపిఐ జిల్లా నాయకులు తాటి వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసరావు,మండల కార్యదర్శి వేములకొండ రమేష్, జిల్లా సమితి సభ్యులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు,తాటి వెంకటేశ్వర్లు,తాటి నిర్మల, పివి రావు ,వెంపటి పరశు రాములు, మనిగ కోటేశ్వరరావు, కంపసటి వెంకన్న,తోటపల్లి సీతారాములు,తండు సోమయ్య,మేకల.రవి,కట్ల సత్యం,యాస వెంకటేశ్వర్లు, గడల శీను,అచన.శీను,మాచర్ల నాగభూషణం ఉన్నారు.

# న్యాయం చేయండి

## అన్ని ఆధారాలు ఉన్నాయి

## రైతు కొమ్మినేని వెంకటనారాయణ



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** కష్టపడి పని చేసుకుని రూపాయి రూపాయి కూడ పెట్టుకుని 20 సంవత్సరాల క్రితం భూమిని కొనుక్కొని సాగు చేసుకుంటుంటే నేడు కొంతమంది భూమి మాదంటూ బెదిరింపులకు పాల్పడుతూ వృద్ధ వయసులో తమను ఇబ్బందులు పెడుతూ తమన మనోవేదనకు గురి చేస్తున్నారని,తనకు న్యాయం చేయాలని రైతు కొమ్మినేని వెంకటనారాయణ అధికారులు వేడుకుంటున్నాడు. వివరాల్లోకెళ్తే మండలం పరిధిలోని బిల్లుపాడు రెవెన్యూలో సర్వేనెంబర్ 406/2 లో తనకు 1ఎకరం 10 కుంటల భూమి తన పేరు మీద రిజిస్ట్రేషన్ అయి పాస్ బుక్ రావడం జరిగిందని ఆయన తెలిపారు.శుక్రవారం కొమ్మినేని వెంకటనారాయణ స్థానిక తాహాసిల్దార్ కార్యాలయంలో తాహాసిల్దార్ రవి కుమార్ కీ తన భూమికి సంబంధించిన పాస్ పుస్తకం జిరాక్స్ సంబంధిత పత్రాలను అందజేశారు.అనంతరం తాహాసిల్దార్ కార్యాలయం బయట జరిగిన విలేకరుల సమావేశంలో రైతు కొమ్మినేని వెంకటనారాయణ మాట్లాడుతూ పొలం రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత సంబంధిత పత్రాలతో మేము పాస్ పుస్తకం చేయించుకోవడం జరిగిందని,తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన పాస్ పుస్తకం కూడా తన పేరు మీదే వచ్చిందని,దానికి సంబంధించిన పాస్ పుస్తకం నెంబరు టి26170050993 పాస్ పుస్తకం నెంబర్ అని తెలిపారు.2004వ సంవత్సరంలో భూమిని కొనుగోలు చేయడం జరిగిందని ఇప్పటికే 20 సంవత్సరాలుగా భూమితన ఆధీనంలోనే ఉందని, తానే పొజిషన్ లో ఉన్నానని,రైతుబంధు పడుతుంది ఆయన వివరించారు. తన భూమి సంబంధించి పూర్తి ఆధారాలున్న, భూమి నాదే అంటూ కొంతమంది బెదిరింపులకు పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన వివరించారు.న్యాయస్థానం పరిధిలో ల్యాండ్ కు సంబంధించిన విషయం ఉందని న్యాయస్థానం మీద తమకు అపారమైన గౌరవం ఉందని న్యాయ వ్యవస్థ మీద గౌరవం ఉండబట్టే న్యాయపోరాటం చేశామని న్యాయం మా పక్కన ఉన్నదని తెలిపారు.అధికారులకు సంబంధించిన భూమికి డాక్యుమెంట్లను చూపించడం జరిగిందని అన్నారు.ఏ విధమైన ఆధారాలు లేకుండానే కొంతమంది తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అధికారులు లోతుగా సమగ్ర విచారణ జరిపి నిజాలను నిగ్గుతెల్చాలని పత్రిక ముఖంగా అధికారులను రైతు వెంకట నారాయణ వేడుకున్నాడు.

# విశ్వనాథపల్లి పాఠశాలకు బీరువాల వితరణ .. ఎన్నారై..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 12)మండలం విశ్వనాధపల్లి హైస్కూల్‌కు ఎన్ఆర్ఐ చెరుకూరి వేణుమాధవ్ రెండు ఇనుప బీరువాలను వితరణ చేశారు. వీటిని గ్రామస్తులు శుక్రవారం హైస్కూల్ హెచ్ఎం పద్మకు అందజేశారు. ఎన్ఆర్ఎస్ వేణుమాధవ్ తన తల్లిదండ్రులైన చెరుకూరి నర్సింహారావు%-%ధనలక్ష్మిల జ్ఞాపకార్థం వివిధ సేవాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.కారేపల్లి క్రాస్‌రోడ్ ప్రయాణికుల సౌకర్యార్థం రూ.3 లక్షల వ్యయంతో బస్ షెల్టర్ నిర్మాణం చేసి దానిలో బల్లాలు ఏర్పాటు చేయించారు. తన స్వగ్రామంలో జరిగే కార్యక్రమాలను తన వంతు సాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న చెరుకూరి వేణుమాధవ్‌ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.బీరువాల అందజేత కార్యక్రమంలో గ్రామపెద్దలు మేదరమట్ల ప్రేమ్‌కుమార్,తాతా వెంకటేశ్వర్లు,తాతా రవికుమార్,హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

# పారిశుధ్య కార్మికులకు నిత్యావసర వస్తువుల వితరణ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 12) మండలంలోని పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం 6 నెలల వేతనాలు రాక ఇబ్బందులు పడుతుండటంతో వారికి సింగరేణి గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లానాయకులైన ఎస్‌కె.గౌసుద్దీన్ నిత్యావసర వస్తువులను అందజేశారు. గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేస్తూ ప్రజలను కాపాడుతున్న కార్మికులకు వేతనాలు రాక అవస్థలు తెలుసుకోని వారికి 50 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందజేసినట్లు గౌసుద్దీన్ తెలిపారు.ప్రభుత్వం చిన్న ఉద్యోగులు,కార్మికుల వేతనాల విడుదలలో జాప్యం చేయవద్దని వారికి నెలనెల వేతనాలు అందేలా ఏర్పాట్లు చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో జీపీ కార్మికులు దిండు లచ్చయ్య, బోళ్ల కొమరయ్య, సుల్తానా,యాదగిరి, ఉమా,పద్మ, శ్రీను, తిరుపతయ్య, ఆదెర్ల గౌతమ్, అచ్చయ్య పాల్గొన్నారు.

# ఫ్యాన్ రెక్కలు తగిలి ఒక వ్యక్తి మృతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 12)ఫ్యాన్ రెక్కలు తగిలి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన సింగరేణి మండలం సూర్యతండాలో శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం సూర్యతండాకు చెందిన జర్పుల శంకర్(55) రైల్వే పని చేస్తుంటాడు. సూర్యతండాలో పూరిగుడిసెలో నివాసం ఉంటున్నాడు.భార్య కూతురు నివాసం ఉండే భాగ్యనగర్‌తండాకు వెళ్ళింది. ఈక్రమంలో శుక్రవారం కూలీ పని వెళ్లివచ్చిన శంకర్ అలసటతో ఇంట్లో ఫ్యాన్ వేసుకోని నిద్రించే క్రమంలో ప్రమాదావశాత్తు ఫ్యాన్ రెక్కలు మెడకు తగలటంతో మెడకు రెక్కలు కోసుక పోయి అక్కడి అక్కడే కుప్పకూలి పోయాడు. ఇంట్లో ఫ్యాన్ తిరుగుతున్న చప్పుడు అవుతుండటంతో బంధువులు గుడిసెలో చూడగా శంకర్ క్రింద పడి ఉండటంతో మెడకు గాయం అయి మృతి చెంది ఉన్నాడు.దీనికి సంబంధించి భార్య ఈరి పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విజయ కళాశాలలో ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) :** స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు విన్సున్ గ్లోబల్ టెక్నాలజీ, కిట్స్ కా ఫోర్ట్ ఇన్నోవేషన్స్ సంయుక్తంగా ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ని శుక్రవారం నిర్వహించారు. కోర్ బ్రాంచెస్ ఐన ఈ సి ఈ, ఈఈఈ విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. మూడు రౌండ్స్ లో ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొదటిగా టెక్నికల్ రౌండ్, గ్రూప్ డిస్కషన్, చివరగా హెచ్ఆర్ రౌండ్స్ పూర్తి అనంతరం అర్హత సాధించిన 35 మంది విద్యార్థులకు ఫాక్స్ కాన్ అంఫెనోల్, ఇండో మిమ్ అనే సంస్థలు ఆఫర్ లెటర్స్ లను అందించారు. ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థులు వచ్చేవారం లో బెంగళూరు వెళ్లి జాయిన్ కావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సురేష్ హెచ్ ఆర్ మేనేజర్ విన్సున్ గ్లోబల్ టెక్నాలజీస్ మరియు జి.సూర్య ప్రకాష్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆయేషా తరుణం కళాశాలలో ఆన్ క్యాంపస్ డ్రైవ్ ని



నిర్వహించారు. ఉద్యోగ అవకాశం కల్పించిన ఆయా సంస్థలకు కళాశాల యాజమాన్యానికి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల వైస్ చైర్మన్ పారుపల్లి. విజయలక్ష్మి ఈ డ్రైవ్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ముఖ్యంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి చిన్నయ్య, డీన్ డాక్టర్ డి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ ఎంపిటిసి లక్ష్మీనారాయణ మృతి

## తండ్రికి తలకొరొరివి పెట్టిన తనయురాలు

## నిబద్ధత నాయకుడికి నివాళులు అర్పించిన శ్రేణులు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) :** గత కొంత కాలం అనారోగ్య%శీ%తో బాధపడుతూన్న మాజీ ఎంపిటిసి సభ్యులు గుణగంటి.వెంకట లక్ష్మీనారాయణ( 47)గురువారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య సరోజిని,ఇద్దరు కుమార్తెలు రితిక, సాధిక బిటెక్,ఇంటర్ చదువుతున్నారు. మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన గుణగంటి.లక్ష్మీనారాయణ సిపిఐ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ క్రియాశీక సభ్యత్వం తీసుకొని చిన్న వయస్సు నుండే పార్టీ కోసం పనిచేస్తూ నిబద్ధతతో అందరివాడిగా తలలో నాలికగా ఉన్న తను అంచలంచెలుగా ఎదుగుతూ మంచినాయకత్వం లక్షణాలున్న తనకు సిపిఐ పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.నాటి నుండి పార్టీ అభివృద్ధి తో పాటు ప్రజాసమస్యల పరిస్కారం కోసం కృషి చేసారు.గ్రామంలోని సీనియర్ నాయకులతో కలిసి



పనిచేస్తున్న లక్ష్మీనారాయణ గమనించిన సిపిఐ జిల్లా,మండలపార్టీ నాయకత్వం గ్రామంలోని ఎంపిటిసి గా పోటీచేయుటకు అవకాశం కల్పించిన తరుణంలో ప్రత్యర్థిపై మెజార్టీ ఓట్లతో గెలుపొందాడు.ప్రస్తుతం గోపవరం సొసైటీ డైరెక్టర్ గా పనిచేస్తూన్న తనను మహమ్మారి క్యాన్సర్ రోగంతో గత కొంతకాలంగా బాధపడుతూ హైదరాబాద్ లోని ప్రవేట్ హాస్పిటల్లో శికిత్సపొందుతూ మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వివిధ పార్టీలకు చెందిన జిల్లా,మండల నాయకులు, అధికారులు, శ్రేయోభిలాషులు గ్రామానికి గ్రామానికి చేరుకొని లక్ష్మీనారాయణ మృత దేహాన్నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. లక్ష్మీనారాయణ భౌతికకాయాన్ని కి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు.ప్రసాద్ జెండాను కప్పి జోహార్లు అర్పించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా. నాగేశ్వరావు, ఖమ్మం జిల్లామహిళ అధ్యక్షురాలు దొబ్బల. సౌజన్య, భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నారపు. కనకయ్య, ఎర్ర.బాబు, దొండపాటి.రమేష్, సూరంపల్లి. రామారావు, ఆత్మకమిటి చైర్మన్ కోసూరి.శ్రీను,పోటు. కళావతి, వెంపటి.పరుశురాములు, వేములకొండ. రమేష్, కోటి, పొన్నం.వెంకటేశ్వర్లు, కంసాని.ఐలయ్య, బొంతు.రాంబాబు, భూక్యా. వీరభద్ర%శీ% నాయక్, పోట్లపల్లి. శేషగిరి రావు, దారగాని. రాములు, ఎక్కే.మస్తాన్, బుగ్గవీటి.సరళ, తాళ్లపల్లి.కృష్ణ, మాజీ సర్పంచ్ చిలుకూరు. నాగేంద్రమ్మ, జీడియ్య, అన్నారపు. వెంకటేశ్వర్లు, ఎస్కె.రంజాన్, పాపట్ల.ఏసు తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంతిక్రియలను శుక్రవారం నిర్వహించారు. అతిచిన్నవయస్సులో ఎంతో మంచిపేరు సంపాదించుకున్న లక్ష్మీనారాయణ ను కడసారిగా చూసేందుకు గ్రామంతో పాటు చుట్టూ పక్కల గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చారు..... తండ్రికి తలకొరివి పెట్టిన తనాయురాలు.. .వెంకటలక్ష్మీ%ఎ% నారాయణ కు ఇద్దరు కుమార్తెలు కావడంతో పెద్ద కుమార్తె రితిక తలకొరివి పెట్టింది.కడసారిగా చూసేందుకు వచ్చిన ప్రజలు ముగ్గురు తొడ ఒకతమ్ముడు కావడంతో తమ్ముడి మృత దేహంపై పడి ఏడ్చి మా నుండి దూరమైపోతున్నవా తమ్ముడు అంటూ అక్క,చెల్లిలా ఏడ్చిన తీరు, ఆవిధారక దృశ్యాన్ని చూసి దుక్కణ్ణి ప్రతి ఒక్కరు ఆపుకోలేకపోయారు.

# మీ సేవలు మరువలేనివి





## కదలి వచ్చిన కుర్నవల్లి.. బదిలీపై వెళ్లిన టీచర్లకు ఆత్మీయ వీడ్కోలు

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు తోటి ఉద్యోగస్తులతో పాటు, గ్రామస్తులంతా ఏకమై చిరు సత్కారం తో ఆత్మీయ వీడ్కోలు పలికారు.వివరాల్లోకెళితే తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కుర్నవల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగరీత్యా ఉపాధ్యాయులుగా వచ్చి ఈటీవల జరిగిన బదిలీల లో భాగంగా వేరువేరు పాఠశాలలకు బదిలీపై వెళ్లిన 11 మంది ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామమంతా ఏకమై తమ ఊరి పాఠశాల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించిన ఉపాధ్యాయులకు పూల వర్షం నడుమ చిరు సన్మానంతో సత్కరించారు. అనంతరం స్థానిక రైతు వేదికలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాలలో వక్తలు ప్రసంగిస్తూ ఉద్యోగి జీవితంలో బదిలీలు తప్పనిసరి అని,ఎక్కడ పని చేసిన వారి సేవలు,జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం





**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆరెం వరలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం రోజున మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది.గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది.పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు రాక,వచ్చిన వారితోనే సమావేశాన్ని తూ తూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం పలువురిని విస్మయానికి గురి చేసింది.మండల సరసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో ప్రజల సమస్యలను వివరించే వారు లేరని,అధికారులు ఆడిందే ఆట-పాడిందే పాటగా మారిందని ప్రజలు వాపోతున్నారు.మండల సర్వసభ్య సమావేశంలో మండల సమస్యలపై కానీ అభివృద్ధి పై కానీ సమగ్రంగా చర్చ జరిగిన దాఖలాలు లేవని వాపోతున్నారు.మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగినవి,జరుగుతున్నాయో మండల ప్రజలకు తెలియదు.సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులకు,వచ్చిన నిధులపై ఖర్చు అయిన తీరుపై సమావేశంలో ఇప్పటివరకు ఎవరూ అడిగి చర్చకు దారి తీసిన దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు చెబుతున్నారు.దీనివల్ల సర్వసభ్య సమావేశం ప్రతిసారి నామమాత్రంగానే జరుగుతుంది.మండల సర్వసభ్య సమావేశంలో కొందరు అధికారులు మాత్రమే సమావేశం ఏర్పాటు చేసుకొని వారు మాత్రమే నామమాత్రంగా వివరాలు చెప్పుకొని గంట సమయంలోనే సమావేశం ముగించుకుంటున్న పరిస్థితులు మండలంలో నెలకొన్నాయి.ఇప్పటివరకు జరిగిన సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానాలు అవి అమలు అయిన తీరు ఎవరికి తెలియవు.ఈ సమావేశంలో సమస్యలపై చర్చకు దారి తీసే నాయకులే మండలంలో కరువయ్యారు.గ్రామపంచాయతీ గురించి ఒకరు ఇద్దరు ఎంపీటీసీలు తప్ప పూర్తిస్థాయిలో చర్చించే ప్రస్తావన కొరవడితే,దీంతో మండలంలో అభివృద్ధి ఎక్కడ జరుగుతుందో ఎవరికి తెలిసే పరిస్థితి లేదు.కాబట్టి ఇప్పటికైనా మండల సర్వసభ్య సమావేశాన్ని పటిష్టంగా ఏర్పాటు చేసి మండలంలో వివిధ శాఖలు పనిచేస్తున్న తీరు,వాటి అభివృద్ధి, వచ్చిన నిధులపై సమగ్రమైన చర్చ జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు.కొన్ని శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో ఎంపిపి ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ బాదావత్ బుజ్జి, వైస్ ఎంపిపి మల్లయ్య,ఎంపిడిఓ పాశం వెంకటేశ్వరావు, ఎమ్మార్వో శేషగిరిరావు, ఎండిఓ రమేష్, ఎంపిటీసీలు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మండలంలోని అసైన్డ్ భూమి అక్రమణలు తొలగించాలి..

## అసెన్డ్ పట్టా ఇచ్చిన పేదలకు భూమి చూపాలి..అఖిల పక్ష నాయకులు





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 12) మండలంలోని కమలాపురం రెవిన్యూ గ్రామ పరిధిలో పేదలకు చెందిన ఆసైన్డ్ భూమి అక్రమణలకు గురైందని దానిని లబ్ధిదారుల్కెన పేదలకు ఇవ్వాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్లో ప్రభుత్వం అసైన్డ్ భూమి పట్టా ఇచ్చి భూమి చూపని వారితో అఖిల పక్షానాయకులు సమావేశమైనారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఎన్డీ జిల్లా నాయకులు వై.ప్రకాష్, మాస్లైన్ నాయకులు గుగులోత్ తేజానాయక్లు మాట్లాడుతూ కమలపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెం. 147లో 112 ఎకరాలు అసైన్డ్ భూమి ఉందని దానిలో 1995 సంవత్సరంలో చీమ్నాతండా, బటితండా లకు చెందిన 18 మంది పేదలకు 80 ఎకరాలు ప్రభుత్వం ఆసైన్డ్ పట్టా ఇచ్చిందని తెలిపారు. మిగిలిన అసైన్డ్ భూమి 32 ఎకరాలలో 10 ఎకరాలు రోడ్డు క్రింద పోగా మిగిలినా 22 ఎకరాలను 2011లో మేకలతండా, దుబ్బతండా చెందిన పేదలతో పాటు లంగిపోయిన నక్సల్స్కు పునరావాసం క్రింద పంపిణి చేసిందన్నారు. భూమి పట్టాలిచ్చిన అధికారులు వాటికి హద్దులు చూపక పోవటంతోలబ్ధిదారులు సాగు చేయలేదు. దీనిని అసరా చేసుకున్న కొందరు గిరిజనేతరులు, పట్టాలున్నా గిరిజనులు ఆసైన్డ్భూమిని అక్రమించుకున్నారన్నారు. అట్టి భూమిపై హక్కులున్న పేదలు వెళ్ళితే వారిపై దౌర్జన్యం చేస్తుండటంతో బాధితులు అఖిల పక్షాన్ని ఆశ్రయించారన్నారు. దీనిపై చర్చించిన అఖిల పక్ష నాయకులు, ప్రజాప్రతినిధులు తహసీల్దార్ ఎస్.సురేష్కుమార్ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆసైన్డ్ భూమి అక్రమణలు తొలగించి పట్టాలున్నా పేదలకు ఇవ్వాలని వినతిలో కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్, సీపీఎం నాయకులు ముండ్ల ఏకాంబరం, మాస్లైన్ నాయకులు దారావత్ సక్రు, తాటి పాపారావు, గ్రామపెద్దలు గుగులోత్ మంగ్యా, బానోత్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో విద్యా వ్యాప్తికి లక్ష్మారెడ్డి చేసిన కృషి మరువలేనిది

**-పేదల కష్టాలు, బాధలు తెలిసిన మహెూన్నత వ్యక్తి కేఎల్ఆర్.**
**-లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నేటితరం నడుచుకోవాలి.**
**-వందేళ్లైనా అయనా జ్ఞాపకాలు మర్చిపోలేం.**
**-లక్ష్మారెడ్డి 13వ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా.**






పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్) - కెఎల్ఆర్ విద్యాసంస్థల అధినేత, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ కాటిరెడ్డి లక్ష్మారెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా శుక్రవారం స్థానిక కెఎల్ఆర్ ఘాట్ వద్ద లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ ఏజెన్సీలో విద్యా వ్యాప్తికి లక్ష్మారెడ్డి చేసిన కృషి మరువలేనిదిని, లక్ష్మారెడ్డి మొదటి నుంచి పోరాట పటిమ కలిగిన వ్యక్తిగా, విద్యార్థి నాయకుడుగా, పేద విద్యార్థుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్థలను స్థాపించి పేద విద్యార్థులకు విద్య అందించిన వ్యక్తని అన్నారు. పేదల కష్టాలు, బాధలు తెలిసిన మహెూన్నత వ్యక్తి లక్ష్మారెడ్డిని ఎందరో పేద విద్యార్థులకు విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దిన లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నేటితరం నడుచుకుంటూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు. వందేళ్లైనా లక్ష్మారెడ్డి జ్ఞాపకాలు మర్చిపోలేనని తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నారాటి ప్రసాద్, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండలం కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్, ముత్యాల కిరణ్ కుమార్, ఎండీ పాషా, జకరయ్య, ఆదినారాయణ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి



**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.**





ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యనభ్యసించడానికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు.సంపూర్ణత అభియాన్లో భాగంగా శు క్రవారం ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల,కస్తూరిభాగాంధీబాలికా విద్యాలయంను జిల్లాకలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు.ముందుగా జూనియర్ కళాశాల పరిసరాలను, భవనాన్ని పరిశీలించి, కళాశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచాలని గడ్డి , పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు.కళాశాల భవనం, విద్యుదీకరణ పనులు, మంచినీటి సౌకర్యం, తరగతి గదుల ఫ్లోరింగ్, తలుపులు, రంగులు, తదితర అన్ని మౌలికలు సదుపాయాలు కల్పించడానికి కావలసిన ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావుని ఆదేశించారు. కళాశాల ఆవరణలో వాలీబాల్, షటిల్ కోర్టులు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, విశాలమైన ఆవరణంలో చెట్లను నాటాలని సూచించారు. కళాశాల ఆవరణలో ఉన్న కోణా కార్పస్ చెట్లను తొలగించాలని ఆదేశించారు. కళాశాలఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు ఒకేషనల్ తరగతులలో కావలసిన పరికరాలు అమర్చి తగిన శిక్షణ ఇవ్వవలసిందిగా ఆదేశించారు.అనంతరం ములకలపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను పరిశీలించారు. కళాశాల విద్యార్థినిలతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న ఆహారం, మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాలలోని మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఆదేశించారు. సెకండ్ ఇయర్ ఎం పిహెచ్ఎస్ తరగతిగదిలో కలెక్టర్ వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ నర్సింగ్ కోర్సు చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఉపాధి దొరుకుతుందని, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థిని లు శ్రద్ధగా విద్యనభ్యసించాలని సూచించారు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్సులో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించిన పి సౌమ్య అనే విద్యార్థినిని అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ములకలపల్లి తాసిల్దార్ పుల్లారావు, ఎండిఓ భారతి,ఎంఈఓ శ్రీరామ్ మూర్తి, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సక్కుబాయి, కేజీవీబీ అధికారి అన్నామని తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ టీచర్లకు ముగిసిన శిక్షణ




అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని రైతు వేదికలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో చంద్రగొండ ప్రాజెక్ట్ సిడిపిఓ సిహెచ్ నిర్మల జ్యోతి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం సవరించిన నూతన విద్యా విధానం బోధనపై అంగన్వాడి టీచర్లకు శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, జూలూరుపాడు మండలాలకు చెందిన అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగమణి, గంగాజలం, అరుణ, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ వరల్డ్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని న్యూ వరల్డ్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి అశ్వాపురం మండల ఎంపీపీ ముత్తినేని సుజాత ముఖ్య అతిథిగా పాల్గొని కొత్త తరగతిలోకి అడుగుపెడుతున్న చిన్నారులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో న్యూ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ పుష్పకుమారి, రవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ దొడ్డ రమేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పొదేం వీరయ్యను సన్మానించిన ఇల్లందు పట్టణ కాంగ్రెస్ నేతలు

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం మాజీ శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, మండల అధ్యక్షులు దర్యాకుల రామారావు, తోట వెంకటేశ్వరరావు, ఈశ్వర్ గౌడ్, గురూ జాన్సన్, తదితరులు హైదరాబాద్ వెళ్లి పోదెం వీరయ్యకు శు భాకాంక్షలు తెలిపి శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్ మాట్లాడుతూ పిలిస్తే పలికే పోదేం వీరయ్య భద్రాచలం శాసనసభ్యులుగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షుడుగా ప్రజలకు చేరువలో ఉండి అనేక సేవలు చేశారన్నారు.పోదెం వీరయ్య అటవీ శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్గా ప్రజలకు రాష్ట్రానికి ప్రభుత్వానికి సేవచేసి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.



# సమీకృత వ్యవసాయం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు





**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- సమీకృత వ్యవసాయం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. శుక్రవారం ములకలపల్లి మండలం కొత్తూరు గ్రామం లోని సోయం కృష్ణ అనే రైతు వేసిన మునగ నర్సరీను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంటను వేస్తున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు,సబ్సిడీ లు అందుతాయని అదేవిధంగా పంట చేనులో ఫారం పాండ్లు ఎనర్జీఎస్ ద్వారా తీయించడం జరుగుతుందని ఈ ఫారం పాండ్లలో రైతు చేపల పెంపకం చేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. అనంతరం తేనెటీగలు పెంపకం తో పాటు సమీకృత వ్యవసాయం చేస్తున్న చంద్రావు రైతు తోటను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సమీకృత వ్యవసాయ క్షేత్రంలో భాగంగా పామాయిల్ తోటలో పామాయిల్ తోట తో పాటు జామ పంటను పరిశీలించి దీనితోపాటు మునగ సాగు కూడా చేపట్టాలని సూచించారు. పశు సంరక్షణలో భాగంగా పశువుల పెంపకం తో పాటు వాటి పేడతో స్వయంగా ఎరువులు తయారు చేస్తూ తోటలకు ఎరువుగా ఉపయోగించడం ఆయన తెలుసుకున్నారు. పామాయిల్ తోటలోనాటు కోళ్ల పెంపకాన్నిపరిశీలించారు. అనంతరం కలెక్టర్ చంద్రావు దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఒక పంట మీదనే ఆధారపడకుండా సీజన్ వారీగా పంటలను పండిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ములకలపల్లి మండలం పాతూరుకి చెందిన ఈదర మురళి అనే రైతు చేపల చెరువుతోపాటు బంతి సాగును పరిశీలించిన కలెక్టర్ రైతులందరూ ఈ విధంగా సమీకృత వ్యవసాయం చేయడం ద్వారా అధిక లాభాలు పొందాలి అని తెలియజేశారు. ప్రతి గ్రామపంచాయతీలో అజోలా పెంపకం చేపట్టి వరి పంట వేసే రైతులందరికీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా రైతులకు ఎరువుల వినియోగం తగ్గుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

**- కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి**

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**





భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్న్యూస్) - పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో జిల్లా ఎస్పీ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు, రైటర్లు,టెక్ టీం ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు తలెత్తితే డీసిఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కేసు నమోదు అయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతి విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు. ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటీ సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, భద్రాచలం సీఐ సంజీవరావు, దుమ్ముగూడెం సీఐ అశోక్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్, ఇల్లందు సీఐ సత్యనారాయణ, అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి భక్తులకు తప్పని రవాణా కష్టాలు

**-బస్సులు నిలపకపోవడం వలన ఇక్కట్లు.**
**-స్టాప్ ఉన్న నిలపడం లేదు.**
**-యేటా లక్షల్లో భక్తులు, కోట్లల్లో ఆదాయం.**
**-దేవాదాయ శాఖ దృష్టి సారించాలి.**
**-సందర్శనార్థం వచ్చే వారికీ ప్రయాణం సులభతరం చేయాలి.**





పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పుణ్యక్షేత్రాల దర్శనాలు ఎక్కువగా పెరిగిపోయాయి. తద్వారా దేవాదాయ శాఖకి ఆదాయం కూడా అధికంగానే సమకూరుతుంది. తెలంగాణ వ్యాప్తంగా అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పేరుగాంచిన పాల్వంచ సమీపంలో గల పెద్దమ్మ తల్లి దేవస్థానం ఎంతో ప్రాచుర్యం కలిగిన పుణ్యక్షేత్రాలు ఒకటిగా ఇక్కడి ప్రజలు భావిస్తారు. ఇక్కడ దేవస్థానం సందర్శనకు ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసినప్పటికీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపకపోవడం వలన దూరప్రాంతాల నుండి దర్శనానికి వచ్చిన భక్తులకు రవాణా విషయంలో కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆర్టిసి అధికారులు స్టాప్ ఏర్పాటు చేసిన బస్సు డ్రైవర్ మాత్రం ఆపడానికి నిరకరిస్తూన్నాడని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఆదివారం వేలల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా యేటా రెండు తెలుగు రాష్ట్రాల నుండి అమ్మవారికి మొక్కులను సమర్పించడానికి లక్షల్లో భక్తులు ఆలయానికి వస్తుంటారు. వారి వలన దేవస్థాన ఆదాయం కూడా ఎక్కువగానే వస్తుంది. వీటిని దృష్టిలో ఉంచుకొని దేవాదాయ శాఖ అధికారులు బస్సు ని దేవస్థాన సమీపంలో ఏర్పాటు చేసిన స్టాప్ లో బస్సులను ఆలయ సమయాల్లో అందుబాటులో ఉండే విధంగా ఉమ్మడి ఖమ్మం, కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, డిపోల నుండి వచ్చే సూపర్ లక్సరీ బస్సులను పెంచి భక్తుల రవాణా సులభతరం చేయాలని పలువురు వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

-డిపో మేనేజర్: పెద్దమ్మతల్లి దేవస్థానం వద్ద ప్రత్యేకంగా స్టాప్ ను ఏర్పాటు చేసాం అని ఆలయ సందర్శనకి వచ్చే భక్తులకు ఆర్టీసీ తరుపున ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నాం అని సందర్శనార్థం వచ్చే వారికీ ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన తమ దృష్టికి తెలపాలంటూ కొత్తగూడెం బస్ డిపో మేనేజర్ బి. వెంకటేశ్వరావు తెలిపారు. డ్రైవర్, కండక్టర్ కి కూడా స్టాప్ వద్ద బస్సులని నిలపాలంటూ తెలిపామని అయన అన్నారు.



## నేడు గట్టు గూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**-ఏడిఏ వెంకటేశ్వర్లు**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని గట్టుగూడెం గ్రామ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు నేడు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిల్లుతుందని అశ్వరావుపేట ఏడిఏ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్తు లైన్‌ల మరమ్మతుల జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే ఆ ప్రాంత రైతులు, విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.



# ప్రభుత్వ పాఠశాలను ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దాలి



**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు యు. హరీష్.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)– ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు శుక్రవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఈ హరీష్ ప్రతినిధి బృందం ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్లైజేషన్ పేరుతో ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు మూతపడడానికి కారణమైందని ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఎన్నుకున్న ప్రజలకు ప్రభుత్వ విద్యను పటిష్టం చేసే దానికోసం పలు విధాల కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని శిథిలవస్థలో ఉన్న స్కూళ్లకు నూతన భవనాలు నిర్మించాలని పాఠశాలలో సానిటైజింగ్ చేయకపోవడంతో విద్యార్థులు దోమలతో ఇక్కట్లు పడుతున్నారని ఇల్లందు మున్సిపాలిటీ నుండి సిబ్బందిని ఏర్పాటు చేసి స్కూళ్లలో పెరిగిన చెత్త చదారని తొలగింపచేయాలని ఆయన కోరారు. ప్రైవేటు పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలలో కూడా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్టల్లోను, ఆశ్రమ పాఠశాలలోనూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని,విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని అన్నారు. పాఠాలు చెప్పేమా దులిపేసుకుందామా, ఇంటికి పోదాం,సమయం అయిపోయిందనే అని రీతిలో కాకుండా ప్రభుత్వ విద్యా విధానంలో మార్పులు రావాలని, పునాదితో కూడిన విద్యను ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సాయి, చౌరుష్, మహేష్ పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ లపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి

**–పిడిఎస్‌యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి నరేందర్**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని పిడిఎస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం 10 యేండ్ల కాలంలో విద్యార్థులకు స్కాలర్షిప్ లు చెల్లించకుండా కాలయాపన చేసి మొండి చేయి చూపించారని ఫలితంగా విద్యార్థులు ఫీజులు చెల్లించలేక నేటికీ తమ సర్టిఫికెట్స్ ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాల వద్దనే ఉన్నాయని తెలిపారు. అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని ఇప్పటివరకు తెలంగాణా విద్యార్థులకు సుమారు 7 వేల కోట్ల చెల్లించాల్సి ఉందని వీటిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా దృష్టి సారించకపోవడంతో విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురి కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఫీజులు చెల్లించ లేకపోవడంతో విద్యార్థులు పై చదువులకు వెళ్లలేకపోయారని, విద్యాసంస్థలు నడిపించలేక కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యాసంస్థలను మూసివేశారని, మరికొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు కొత్త గురుకులాలకు అద్దె భవనాలుగా ప్రభుత్వానికి అప్పజెప్పిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఏది ఏమైనా ప్రభుత్వం స్కాలర్షిప్ ల పై ఒక స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రభుత్వానికి, ప్రవేటు విద్యాసంస్థల యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని తక్షణమే స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిడి యస్ యూ గుండాల మండల నాయకులు వినయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రారంభమై నెల రోజులు అయినా అమ్మ ఆదర్శ పాఠశాలలో పూర్తికాని పనులు



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని తుమ్మలగూడెం పంచాయతీ రెగుళ్ళ గ్రామంలో పాఠశాల ప్రారంభమై నెల రోజులు అయినా అమ్మ ఆదర్శ పాఠశాలలో మైనర్ రిపేరింగ్ పనులు ఇంకా అవ్వలేదు. వాటర్ సదుపాయం లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. ఏ ఒక్క పని కూడా పూర్తి కాలేదు స్కూల్లో ఫ్యాన్లు ఫీడ్ చేశారు. ఆపైన స్లాబ్ శిధిలా వ్యవస్థకు చేరుకుంది. ఆ పైన కప్పులు ఎప్పుడు పడతాయో తెలియదు. పిల్లలకి ఏమైతుందో తెలియదు. పిల్లలని స్కూలుకు పంపాలి అంటే తల్లిదండ్రులు ఆందోళనకు గురై పిల్లలను స్కూలు కూడా పంపడం లేదు. అంచనా నాలుగు లక్షల ఇరవై వేలు మైనారిపురం కోసం శాంక్షన్ అవ్వగా ఏ పని కూడా పూర్తి కాలేదు బిల్లులు అయితే కాజేస్తున్నారు. ఈ బిల్డింగ్ మైనర్ రిపేరింగ్ కాంట్రాక్టర్ ని అడగగా రేపు వచ్చి చేస్తా ఎల్లుండి వచ్చి చేస్తా ఎన్నిసార్లు అడిగినా ఇదే సమాధానం చెబుతున్నారు. ఇవి సమ్మర్ లో అవ్వవలసిన పనులు ఇంకా పూర్తి కాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్కూల్ మైనర్ రిపేర్లు చేర్పించాల్సిందిగా తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో పోస్టర్ ఆవిష్కరణ



టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 21నఇల్లందులో తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్‌టియు) రాష్ట్ర 5వ మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం టేకులపల్లి మండల పరిధిలోని కేఓసీ లో ఓబి కార్మికులతో , టిప్పర్ కార్మికులతో పోస్టర్స్ ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు.ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరావు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ లుమాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర రవాణా రంగంలో 25 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరికి సంక్షేమ బోర్డు లేకపోవడం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రైవర్లకు ఉరితాడుగా మారిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మోటర్ కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అందులో భాగంగానే పెనాల్టీలు,అక్రమ వసూళ్లువిచ్చలవిడిగా పెంచారని, దీనితో డ్రైవర్ల పరిస్థితి అగోమ్య గోచరంగా మారిందని అన్నారు.డ్రైవర్ల హక్కులకై ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను, వ్యతిరేకిస్తూ ఈనెల 21న ఇల్లెందు పట్టణంలో ఆటో,మోటార్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి.మోహన్ రావు, జిల్లా నాయకులు పల్లి సుధాకర్,డి. నూనేశ్వరరావు,రేసు అంజయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మామిడి తోటల ప్లాంటేషన్ తనిఖీ చేసిన ఎంపీడీవో

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న మామిడి తోట ప్లాంటేషన్ లను శుక్రవారం మండల ప్రజా పరిషత్ అధికారి రవీందర్ రావు తనిఖీ చేసారు.టేకులపల్లి మండలంలోని సులానగర్, గొల్లపల్లి, కొత్త తండ గ్రామపంచాయతీల లోజరుగుచున్న వన మహొత్సవం మామిడి తోట ప్లాంటేషన్ , ఏవెన్యూ ప్లాంటేషన్ పనులను పరిశీలించినట్లు తెలిపారు. రైతులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ కాలింగ్ శ్రీనివాస్, ఈసి .తిరుపతయ్య, కార్యదర్శులు పవిత్ర, వరుణ్, చిట్టి, టిఏలు, భీముడు, స్వప్న, వెంకటరమణ ,ఎఫ్ఏలు లకన్, బాలాజీ లు తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్‌పిసి కంపెనీ సీఈఓ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోండి

**– ఏపిఎం కే సంతోష్ కుమార్**



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)– కిన్నెరసాని ఉమెన్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సంస్థలో సీఈవో గా పనిచేయడానికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల ఏపిఎం కె సంతోష్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.జిల్లా పిడి, డిఆర్డిఓ, ఆదేశాల మేరకు కిన్నెరసాని ఉమెన్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ లో ఎఫ్.పి.సి చంద్రుగొండ మండలం లో పనిచేయడం కొరకు కంపెనీ సీఈఓ ఉద్యోగానికి ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసే అభ్యర్థుల అర్హతలు అగ్రికల్చర్‌లో డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు, అగ్రికల్చర్ లో మార్కెటింగ్ అనుభవం కలిగి ఉండాలి, అగ్రికల్చర్ బి బి ఏ కలిగి ఉండాలి, కంప్యూటర్ పై పరిజ్ఞానం కలిగి ఉండాలి, కనీసం క్షేత్రస్థాయిలో ఒక సంవత్సరం అనుభవం కలిగి ఉండాలన్నారు. వీటన్నిటిని తీసుకొని మండల కేంద్రంలోని మహాలక్ష్మి మండల సమైక్య కార్యాలయం లో ఈనెల 17న మధ్యాహ్నం రెండు గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సత్కారం



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను, శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ ప్రధాన ఉపాధ్యాయులు ఉండేటి ఆనంద్ కుమార్, వాసిరెడ్డి కృష్ణకుమారి, పాల్గొని బదిలీపై వెళ్తున్న ఆదిలక్ష్మి, హసమ్, రాములు, మహేశ్వరి, కరుణ, రాధాకుమారి, లను శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళు తున్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయులుగా బాధ్యత నిర్వహిస్తున్నామన్నారు. తమకు గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఎన్నో సహాయ సహకారాలు అందించారని గుర్తుచేసుకున్నారు. పాఠశాలను విడిచి వెళ్లాలంటే తమకు బాధ కలుగుతుందని, కానీ ప్రభుత్వ ఉద్యోగులుగా బదిలీలు సర్వసాధారణమని. మేము ఎక్కడికి వెళ్లినా మీరు చూపించిన అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం డి వాజిద్, ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, రాజశ్రీ, సృజన, లక్ష్మణ్, కౌసర్, సుమిత్ర, సత్యవాణి, నాగేశ్వరరావు, వీరన్న, పరిసిగ్, సిఆర్పి సేవియా, విద్యార్థులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలం ఆపకపోతే కార్మిక ఉద్యమము ఉవ్వెత్తున లేస్తుంది



–బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్.

ఇల్లందర్ టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వం సింగరేణి కి బొగ్గు గనులను వేలం లేకుండా ఇవ్వాలని, ఇవ్వకపోతే ఉద్యమం ఉవ్వెత్తున లేపుతామని, కేంద్ర ప్రభుత్వ సర్వీసులను దశల వారీగా పోరాటాలకు పిలుపునిచ్చి సింగరేణి వ్యాప్తంగా స్తంభింపజేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ లు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈసందర్భంగా శుక్రవారం ఒక ప్రకటన లో వారు మాట్లాడుతూ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు 6 వ తేది నుండి 11 వరకు బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా ఆరు రోజులపాటు రిలే నిరాహార దీక్షలో కార్మికులు పాల్గొని విజయవంతం చేశారని, దీక్షా శిబిరంలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు వారు తెలిపారు. కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ లో ఉన్న నూతన బొగ్గు గనులను సింగరేణి కి ఇవ్వకుండా ఎం.ఎం.డి.ఆర్ 2015 చట్టం కింద వేలం ద్వారా ప్రైవేటు వారికి ఇచ్చేందుకు చర్యలు తీసుకుందని వారు ఆరోపించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు గనులను సింగరేణి కి తప్ప ఎవరికీ ఇచ్చేది లేదని నైజాం ప్రభుత్వం లోనే ఏఐటియుసి ఒప్పందం కుదుర్చుకుందని వారు తెలిపారు. 130 సంవత్సరాల క్రితం ప్రైవేటు రంగంలో ఉన్న సింగరేణిని నైజాం ప్రభుత్వం తో పోరాడి ప్రభుత్వ రంగ సంస్థ గా మార్చుకొని తెలంగాణ లో అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ గా లాభాల్లో ఉందని వారు పేర్కొన్నారు.నాటి నుండి నేటి వరకు తెలంగాణ తో పాటు దేశంలోని వివిధ పరిశ్రమలకు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు బొగ్గు సరఫరా చేస్తూ, దేశానికి వెలుగులను ఇవ్వడం తో పాటు వేల కుటుంబాలకు బతుకు తెరువు, నీడ కల్పించిందని వారు పేర్కొన్నారు. తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు నల్ల సూర్యుల వలె సకల జనుల సమ్మెలో పాల్గొని రాష్ట్ర సాధన కోసం ఊతమిచ్చారని, సింగరేణి కార్మికులకు ఉద్యమాలు కొత్తేమీ కాదని, అరెస్టులకు, పోలీస్ వారంటులకు భయపడేది లేదని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఎం.ఎం.డి.ఆర్ చట్టం పేరుతో సింగరేణి కి బొగ్గు గనులను ఇవ్వకుండా గుత్త పెట్టు బడి దారులకు దారాదత్తం చేస్తుందని వారు ఆరోపించారు. జూలై 17 న హైదరాబాద్ లో జరిగే బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకుంటామని, ఒక వేళ వేలం ద్వారా ప్రైవేటు వారు బొగ్గు గనులను దక్కించుకుంటె వాటిని నడుపనీయమని, అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. తెలంగాణ కు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి కి బొగ్గు గనులను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, అదేవిధంగా కోల్ బెల్ట్ ప్రాంతం నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి వేలం వేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకునె విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి, ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# తూచ్....



–చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నాలు
–కరెంట్ మీటర్లను వెనక్కి తెచ్చేందుకు నోటీసులు
–అధికారుల తీరుపై మండిపడుతున్న ప్రజలు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– చర్ల మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయ భూములను ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారికి అండదండలందించి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ చేసిన గ్రామపంచాయతీ అధికారులు ఆ ఆక్రమణలపై రచ్చ జరుగుతుండటంతో “తూచ్” అంటూ తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇంటి పన్నులు కేటాయించాలన్నా, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇవ్వవలసిన అధికారులు అదేమీ లేకుండానే కార్యాలయంలో కూర్చొని తమ ఇష్టం వచ్చినట్లు సర్టిఫికెట్లు జారీ చేయడంతో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన కొందరు కబ్జా కోరులు ఆ ధ్రువీకరణ పత్రంతో విద్యుత్ శాఖ నుండి కరెంటు మీటర్లను పొందారు. సదరు ఆక్రమణలను తొలగించాలని కోరుతూ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజులు రిలే నిరాహారదీక్షలు చేపట్టడంతో స్పందించిన రెవెన్యూ అధికారులు సదరు భూమిలో ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టారు. ఈ పరిణామంతో అక్రమణదారులకు అండగా ఉన్న అధికారులు ఆలోచనలో పడ్డారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నంగా ప్రభుత్వ భూములలో నిర్మించిన అక్రమ నిర్మాణాలకు ఇచ్చిన కరెంటు మీటర్లను వెనక్కి తీసుకువచ్చే పనిలోపడ్డారు. తాము ఇచ్చిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ రద్దు చేస్తున్నామని తక్షణమే కరెంటు మీటర్లను వెనక్కి తీసుకోవాలని కోరుతూ చర్ల మేజర్ గ్రామపంచాయతీ నుండి విద్యుత్ శాఖ అధికారులకు నోటీసు ద్వారా తెలియపరిచారు. ఆ నోటీసులు అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు వారి కార్యాలయం తరపున కరెంటు మీటర్లు వాపస్ ఇచ్చే వలసిందిగా సదరు అక్రమ కట్టడాలకు నోటీసులు అంటించారు. ఇదంతా గమనిస్తున్న మండల ప్రజలు అడుసు తొక్కటమెందుకు కాలు కడగటం ఎందుకు అని అధికారుల తీరును చూసి నవ్వుకుంటున్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులే సర్కారు భూమే కదా మా సొమ్మేం పోయింది సంతకం పెడితే పోలే అనే ఉద్దేశంతో ప్రభుత్వ భూములను అక్రమార్కులకు ధారాదత్తం చేస్తుంటే రానున్న రోజుల్లో చర్ల మండలంలో ప్రభుత్వ భూమి భూతద్దం పెట్టి వెతికినా కనబడదని స్థానికులు మండిపడుతున్నారు. ఆక్రమణదారులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అక్రమ మార్గంలో అందజేస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కేఎల్ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ కె.లక్ష్మారెడ్డి వర్ధంతి



–నివాళులర్పించిన జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల

పాల్వంచ,సూర్య(మేజర్న్యూస్) – ఏజెన్సీ ప్రాంతంలో మూడు దశాబ్దాల క్రితమే విద్యా సంస్థలు నెలకొల్పి ఎంతోమంది గిరిజన ప్రాంత విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి తన వంతు కృషిచేసిన విద్యావేత్త ప్రముఖ కేఎల్ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ కె.లక్ష్మారెడ్డి 13వ వర్ధంతి కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు హాజరై ఘన నివాళులర్పించారు. భద్రాద్రి కొత్తగూడెం ఏరియాలో ప్రైవేటు విద్యారంగంలో విద్యాసంస్థలు లేని సమయంలో ఎంతో ధైర్యంతో ముందుకు వచ్చి ఇంటర్మీడియట్, నర్సింగ్, ఇంజనీరింగ్ కాలేజీలు వంటి విద్యాసంస్థలను నెలకొల్పి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఈ సమాజానికి భావి పౌరులుగా,ఉన్నత విద్యావంతులుగా అందించారని కొనియాడారు.లక్ష్మా రెడ్డి నెలకొల్పిన విద్యాసంస్థల వలన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా వివిధ రంగాల్లో స్థిరపడ్డారని వారి వల్ల వారి కుటుంబాలకే కాకుండా ఈ సమాజానికి కూడా ఎంతో మేలు జరిగిందని గుర్తు చేశారు.లక్ష్మారెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం వారు నెలకొల్పిన విద్యాసంస్థలను నిర్వహిస్తున్న వారి సతీమణి కూడా లక్ష్మారెడ్డి ఆలోచనతో కె ఎల్ ఆర్ విద్యాసంస్థలు ముందుకు తీసుకువెళ్లాలని, మరెంతోమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆళ్ళ మురళి, పాల్వంచ పెద్దమ్మ గుడి కమిటీ చైర్మన్ మహిపతి రామలింగం, తెరాస నాయకులు నాగేంద్ర త్రివేది, కాంగ్రెస్ నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ వై శ్రీనివాస్ రెడ్డి, ముక్తేవి గిరీష్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

–కరపత్రాలను ఆవిష్కరించిన ధరావత్ సురేష్ నాయక్



లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)– సేవాలాల్ సేన త్రిసభ్య కమిటీ ఆదేశానుసారం ఆగస్టు 9వ తారీఖున జరుగు ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయవలసిందిగా సేవాలాల్ సేన సైనికులకు,అనుబంధ సంఘ నాయకులకు, మేధావులకు పిలుపు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ కరపత్రాలను జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ బంజారా జాతి కోల్పోతున్న సంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, జాతి మనుగడతో పాటు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జిఓ నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాలలో అమలు చేయాలి అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జిఓ నెం 3ను పునరుద్ధరించి కొనసాగించాలన్నారు. అలాగే నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, తండా అభివృద్ధి బోర్డ్ ఏర్పాటు చేయాలని, పంచాయతీ పరిధిలో అన్ని శాఖల ఉద్యోగాలు గిరిజనులచే భర్తీ చేయాలని మైదాన ప్రాంత గిరిజనుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక ఎస్టి కమిషన్, ట్రైబల్ అడ్వైజర్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలను గౌరవించి మంత్రి పదవి కేటాయించి నామినేటెడ్ పదవులలో సముచిత స్థానాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బద్రునాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా నాయకులు గూగులోత్ బాలు నాయక్, బానోతు నాగరాజు నాయక్, రమేష్ నాయక్, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయండి-అమర్లపూడి రాము

దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్ )– ఈనెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో జరగబోయే ధర్నా ప్రదర్శనను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పట్టణ కార్యకర్తల సమావేశం పండురి వీరబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు నెలలు గడుస్తున్నా ఎన్నికలలో ఇచ్చిన ఏ హామీలను అమలు చేయలేదన్నారు. ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ 10 లక్షలు ఇచ్చి మిగిలి ఉన్న పోడు భూమి దారులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే రైతులకు రూ 2లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు. ఈ క్రమంలోనే ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 29వ తేదీ జరిగే ప్రదర్శన ధర్నాను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీకి సంబంధించిన అనుబంధ కమిటీల ఎన్నిక నిర్వహించారు.



# ఇది ప్రజాపాలనా..... నియంతృత్వ పాలనా?

- స్కాలర్షిప్ లు అడిగితే విద్యార్థులపై కేసులా
- అక్రమ కేసులను ఖండించండి
- రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే మంత్రుల ఇండ్లు ముట్టడిస్తాం.
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్కు వేలాదిగా తరలి వచ్చిన విద్యార్థులు








కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) – పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచ స్థానిక ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్ వరకు వేలాది మంది విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ గేట్ల వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేసారు, పోలీసులు అత్యుత్సాహంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులను చెల్లాచెదురు చేసారు. ఎస్ఎఫ్ఐ నాయకత్వం కలెక్టరేట్లోకి చొచ్చుకెళ్ళే ప్రయత్నం చేయగా పోలీసులు అరెస్టు చేసి, రోడ్డుపై లాక్కెళ్లారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం, కమిటీ సభ్యులు సిహెచ్.రామ్చరణ్, జిల్లా కమిటీ సభ్యులు జె.యశ్వంత్లపై నూతన భారత న్యాయ సంహిత చట్టం క్రింద అక్రమ కేసులు పెట్టి కోర్టు జడ్జి ముందు హాజరు పర్చారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.8 వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరారు, ట్యూషన్ ఫీజులు చెల్లించాలని ప్రైవేటు యాజమాన్యాలు తీవ్రంగా వేధిస్తున్నాయనీ, వేల రూపాయల ఫీజులు విద్యార్థులు తల్లిదండ్రులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత మూడేళ్లుగా ప్రైవేటు యాజమాన్యాల ఒత్తిడికి, ట్యూషన్ ఫీజులు చెల్లించలేక, పై చదువులకు వెళ్ళలేక 16 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ప్రజాపాలన అనీ, తమ ప్రభుత్వ ఏర్పాటుతో ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారని చెప్పిన ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేసి, నూతన ప్రమాదకర చట్టాలను విద్యార్థులపై మోపి వేధిస్తున్నారన్నారు. ప్రశ్నిస్తే తప్పేంటనీ, తమ హక్కులను కాలరాసే ప్రభుత్వాలపై భవిష్యత్తులోనూ సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నీరుగార్చే చర్యలు మానుకోవాలని తక్షణమే విడుదలకు తగు కార్యాచరణ రూపొందించాలని కోరారు. మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలనీ, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, కెజి టూ పీజి కామన్ విద్యా విధానం తీసుకురావాలని కోరారు. సమస్య పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లాలో మంత్రులను తిరగనివ్వబోమని అడుగడుగునా అడ్డుకుంటామన్నారు. ప్రజాసంఘాలు, మేధావులు అక్రమ కేసులను ఖండించాలని కోరారు.

## ఎందరో పేద విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దిన విద్యావేత్త లక్ష్మారెడ్డి

### – రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – ఎంతో మంది పేద విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్ది, వారిని సమాజంలో సముచిత స్థానం కల్పించిన విద్యావేత్త స్వర్గీయ లక్ష్మారెడ్డి అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కేఎల్ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ కే లక్ష్మారెడ్డి 13 వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో భాగంగా ఆయన విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ ప్రాంతంలో వందలాది మంది విద్యార్థులు కేఎల్ఆర్ వలన నేడు ఉన్నతస్థాయిలో ఉన్నారన్నారు. ఆయన కుటుంబసభ్యులు, సతీమణి నాగమణి, కుమారులు, కుమార్తె కు, సోదరులు శంకర్ రెడ్డికి, గోవింద రెడ్డి, మేనల్లుడు మధుసూదన్ రెడ్డి లకు సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, కాల్వ భాస్కరరావు, బాలినేని నాగేశ్వరరావు, చింత నాగరాజు, కందుకూరి రాము, వై వెంకటేశ్వరరావు, ఒలపల్లి రాంబాబు, పిలకా రమేష్, మల్లిఖార్జున్, వసుమల్ల సుందర్ రావు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## టిజి మార్క్ఫెడ్ డైరెక్టర్ గా నియమితులైన కొత్వాల ను అభినందించిన జిల్లా కలెక్టర్

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –తెలంగాణా రాష్ట్ర మార్క్ఫెడ్కు నూతనంగా నియమింపబడిన డైరెక్టర్, ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించారు. శుక్రవారం పాల్వంచలోని కలెక్టరేట్ లో కలెక్టర్ ను కొత్వాల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ ను శాలువా, బొకే లతో సన్మానించారు. మార్క్ఫెడ్ డైరెక్టర్ గా నియమింపబడినందుకు కొత్వాలను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఖుర్షిద్, అసిస్టెంట్ రిజిస్టర్ సుబ్బారావు, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వరరావు, దారా చిరంజీవి, మాలోత్ కోటి, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



## వర్షాకాలంలో నీళ్ళు నిలవకుండా పడబోసి దోమలను నివారించాలి

### – డ్వాక్రా గ్రూపుల సమైక్య సమావేశంలో కౌన్సిలర్ కంచర్ల జమలయ్య

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) – వర్షాకాల సీజన్ ప్రారంభమై 15 రోజులు కావస్తున్న మీ ఇళ్లల్లో నీళ్లు నిలువ ఉంచకుండా ఇంటి పక్కల టైర్లల్లో గాని బకెట్లలో గాని నీరు నిల్వ ఉన్నచో తక్షణమే పడబోసి దోమలను నివారించుకోవాలని మున్సిపల్ కమిషనర్ శేషాంజన్స్వామి, 8వ వార్డ్ కౌన్సిలర్ కంచర్ల జమలయ్యలు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం మున్సిపాలిటీ పంజాబీగడ్డ 8వ వార్డులో జరిగిన డ్వాక్రా గ్రూపుల సమైక్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. డ్వాక్రా గ్రూపులు స్వయం ప్రతిపత్తి కలిగిన కుటీర పరిశ్రమలు ఇస్తరాకుల తయారుచేసే మిషన్లు కానీ బుట్టలల్లే మిషన్లు గాని పచ్చడ్లు తయారు చేసే మీ కుటుంబానికి ఆర్థికంగా చేయూతనిచ్చే విధంగా డ్వాక్రా గ్రూపులు ఉపయోగపడాలన్నారు. మీరు తీసుకున్నలోన్లు మీ పిల్లల పైచదువులకి ఉపయోగించుకోవాలని డ్వాక్రా గ్రూపు సభ్యులకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్పి, అంగన్వాడీ టీచర్లు, మెప్మా సిబ్బంది, వార్డులో ఉన్న గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.



## 25వ వార్డులో వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన




కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) – మున్సిపాలిటి పరిదిలోని గాజులరాజం బస్తీ 25వ వార్డులో ఇంటింటికి తిరిగి వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల వార్డు కౌన్సిలర్ సాహెరా భేగం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రైడే అండ్ డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు, మున్సిపల్ కమిషనర్ సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. తొలుత ఇంటి చుట్టూ ఆవరణలోని కొబ్బరి బోండాలలో, పూలకుండీలు కూలర్లలో, టైర్లలో, నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలని వార్డు ప్రజలకు సూచించారు. వర్షాకాలంలో వాటిలో దోమలు తయారై ప్రజలకు కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వస్తాయని, వార్డు ప్రజలు ఇంటి ఆవరణం చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ నవీన్, ఆర్పి రాజకుమారి, ఓబి సరోజ, బస్తీ మహిళలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం





జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్)- మండల కేంద్రంలోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాల జూలూరుపాడులో ఉపాధ్యాయులు గా విధులు నిర్వహించిన వాకపల్లి గీత,ధరావత్ భాస్కరరావు,రామావత్ స్వర్ణకుమారి బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాల ప్రస్తుత సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. పాఠశాలలో 13 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ధరావత్ భాస్కర్ తనను అందించిన పాఠశాలకు తన గుర్తుగా రూ 13వేల విలువ గల ఎల్ఈడి టీవీ ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు అందించారు. ఉపాధ్యాయురాలు వాకపల్లి గీత ప్రతి తరగతి గదికి గోడ గడియారాలు అందచేశారు. మరో ఉపాధ్యాయురాలు స్వర్ణకుమారి 6 కుర్చీలు పాఠశాలకు తన గుర్తు గా బహుకరించారు. మండల విద్యాశాఖ అధికారి గుగులోతు వెంకట్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తు విద్యార్థులతో మమేకమై స్నేహభావంతో మెలుగుతూ పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు బదిలీపై వెళుతున్న క్రమంలో వారికి వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బదిలీపై వెళ్లిన పాఠశాలల్లో అంకితభావంతో గొప్ప గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతాజీ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మి నరసయ్య, సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, సీతారాములు, విజయలక్ష్మి, జి మహేష్, పి ఉపేందర్ జె పద్మ,పెద్దలు గుండెపిన్ని వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు వెల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

## టిఎస్ఎఫ్‌డిసి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పోదెం వీరయ్య



– శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ (టిఎస్ఎఫ్‌డిసి)గా పోదెం వీరయ్య శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హైద్రాబాద్ -కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పోదెం వీరయ్యను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.

# విద్యార్థులు సీజనల్ వ్యాధులపై అవగహన



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – మున్సిపాలిటి పరిధిలోని మేదరబస్తీ 19వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రైడే అండ్ డ్రైడే కార్యక్రమాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు, కొత్తగూడెంమున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ సూచనలతో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుకౌన్సిలర్ బండి నరసింహారావు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి, ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థులకు వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. తొలుత ఇంటి చుట్టూ ఆవరణలో ఉన్నటువంటి కొబ్బరి బోండాలలో, పూల కుండీలు కూలర్లలో, టైర్లలో, నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో వాటిలో దోమలు తయారై ప్రజలకు కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వస్తాయని వార్డు ప్రజలు ఇంటి ఆవరణం చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌తో పాటు మున్సిపల్ జవాన్ లక్ష్మణ్, అంగన్వాడి టీచర్స్ పి.సత్యవతి, ఎస్.లక్ష్మి, ఆర్పి రాధిక పాల్గొన్నారు.

## జియో నెట్వర్క్ కాంట్రాక్టర్ తీసిన కందకంలో పడిన పాడి గేదె

-సమాచారం అందించిన జడ్పిటిసి పైడి



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామ శివారులో జియో ఫైబర్ నెట్వర్క్ సిబ్బంది రోడ్డుకు ఇరువైపులా తీసిన కందకాలు తీసి వాటిని పూడ్చకుండా సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు, పాడి గేదెలు ప్రమాదవశాత్తు పడిపోవడంతో ప్రాణహాని జరుగుతోంది. గత రెండు రోజుల క్రితం నెట్వర్క్ కాంట్రాక్టర్స్ తీసిన కందకంలో భారీ పాడి గేదె పడిపోవడంతో గేదెల యాజమాని గాలించి గేదె జాడ దొరకపోవడంతో చేసేదేమీ లేక ఆవేదన చెందాడు.ఈ క్రమంలోనే రోడ్డుపై ఆయన వాహనంలో వెళుతున్న జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కందకంలో పడి ఉన్న గేదె అరవడంతో గుర్తించిన జడ్పిటిసి పైడి స్థానికులకు సమాచారం అందించారు. గేదెకు సంబంధించిన రైతు కందకంలో పడి ఉన్న గేదెను బయటకు తీసి జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. జియో నెట్వర్క్ తీసిన కందకాలను వెంటనే లేనిపక్షంలో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరించారు.

## మైనారిటీ అభ్యర్థులకు గ్రూపు-1లో ఉచిత శిక్షణ

-మైనారిటీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – గ్రూప్ – 1 ప్రిలిమ్స్ లో క్వాలిఫై అయిన మైనారిటీ అభ్యర్థులకు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ వారు హైద్రాబాద్ లోని మైనారిటీ స్టడీ సర్కిల్ నందు అందిస్తున్న ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ ఈనెల 22 నుండి 70 రోజుల పాటు అందిస్తారన్నారు. ఆసక్తి కలవారు ప్రిలిమ్స్ హాల్ టిక్కెట్ , ఆధార్ కార్డ్, విద్యార్హత ధృవీకరణ పత్రాలతో ఈ నెల 19 లోపు తమ, తమ జిల్లాలో గల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో కాని లేదా హైద్రాబాద్ స్టడీ సర్కిల్ కార్యాలయంలో కాని నేరుగా అందించాలని సూచించారు. ఇట్టి అవకాశాన్ని ముస్లింలు , క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, మరియు పార్సీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కొరకు 8520860785, 040-23236112 అనే నంబర్లలో సంప్రదించాలన్నారు.



# ఎఐటియుసి ఆధ్వర్యంలో 6వ రోజు రిలే నిరాహార దీక్ష



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో భాగంగా 6వ రోజు కొత్తగూడెం హెడ్‌ఆఫీసు ముందు నిర్వహిస్తున్న నిరాహార దీక్షల్లో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. ఇట్టి దీక్షలను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి.సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కె.రాజ్‌కుమార్, యూనియన్ సలహా దారులు దమ్మాలపాటి శేషయ్య ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో బొగ్గు గనులను వేలం వేస్తుందని ఆ వేలానికి నిరసనగా అన్ని జిఎం ఆఫీసుల ముందు రిలే నిరాహారదీక్షలు నిర్వహిస్తున్నామని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బొగ్గుబ్లాకులను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. పోరాటాల ద్వారా సింగరేణిని కాపాడుకోని ఎడల భవిష్యత్తులో సింగరేణి మనుగడకు ప్రమాదం ఉందని, ప్రస్తుతం సింగరేణి ఆధ్వర్యంలో నడుపుతున్న బొగ్గు



బావులలో బొగ్గు నిక్షేపలు రోజురోజుకు తగ్గి పోతున్నాయని 2030 నాటికి ప్రస్తుత బొగ్గు బావులన్నీ మూతపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తద్వారా ఉపాది కల్పన కోల్పోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని వారు తెలిపారు. ఒక వేల కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించి బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దు చేసి సింగరేణికి కేటాఇంచనిచో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. కావున కార్మికులు ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉండాలని యావత్తు సింగరేణి కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు వంగ వెంకట్, జి.వీరస్వామి, బ్రాంచ్ నాయకులు జె.గట్టయ్య, ఎస్.వి.రమణమూర్తి, క్రిస్టోఫర్, ఎస్.శ్రీనివాస్, సురేంధర్, చంద్రయ్య, ఎస్.సుధాకర్, ఎస్.శ్రీనివాస్, కె.రాజేశ్వర్‌రావు, డి.నర్సింహారావు, ఆర్.భరణి, షేక్ హుమాయూన్, కె.రాములు, ఎస్.నాగేశ్వర్‌రావు, గోపికృష్ణ, డి.నాగేశ్వర్‌రావు, బి.సూర్యప్రకాశ్, ప్రకాష్, అనంతలక్ష్మి, పల్నాటి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా హెల్త్ కార్డుల పంపిణీ



కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)– తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులకు జారీ చేసిన హెల్త్ కార్డులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ 500 మంది న్యాయవాదులకు శుక్రవారం అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో బార్ అ సోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, దమ్మపేట బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, మణుగూరు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, ఇల్లందు బార్ అ సోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వారి వారి హెల్త్ కార్డులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అందజేశారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా హెల్త్ కార్డుల పంపిణీ కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)– తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులకు జారీ చేసిన హెల్త్ కార్డులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ 500 మంది న్యాయవాదులకు శుక్రవారం అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో బార్ అ సోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, దమ్మపేట బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, మణుగూరు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, ఇల్లందు బార్ అ సోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వారి వారి హెల్త్ కార్డులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అందజేశారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలను నిర్ణయించాలి

**– ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ప్రస్తుత ప్రభుత్వంలో కనీస వేతనాలు పెంచి అమలు పరచాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కార్పొరేట్‌లో జరిగిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన కనీస వేతనాల సలహా మండలి నూతన చైర్మన్ జనక్ ప్రసాద్ తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాలను నిర్ణయించి, అమలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాలు జీవోలను తక్షణమే రివైజ్ చేయాలన్నారు. అరకొర వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ఆశలను నెరవేర్చాలని పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు లాభాలను ఆర్జిస్తున్న సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ తక్షణమే వేతనాల పెంపుదలకు చర్యలు తీసుకోవాలని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకుమార్, ప్రమీల, సుశీల, స్వరూప, కుమార్, భాగ్య, లక్ష్మి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్షిప్‌లపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి

**– పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృథ్వీ**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృథ్వీ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం 10 యేండ్ల కాలంలో విద్యార్థులకు స్కాలర్షిప్‌లు చెల్లించకుండా కాలయాపన చేసి మొండి చేయి చూపించారని ఫలితంగా విద్యార్థులు ఫీజులు చెల్లించలేక నేటికీ తమ సర్టిఫికెట్స్ ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాల వద్దనే ఉన్నాయని తెలిపారు. అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని ఇప్పటివరకు తెలంగాణా విద్యార్థులకు సుమారు 7 వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని వీటిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా దృష్టి సారించకపోవడంతో విద్యార్థులు తీవ్ర మనోవిధానం గురికావాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో ఫీజులు చెల్లించలేని విద్యార్థులు పైచదువులకు వెళ్లలేకపోయారని, విద్యాసంస్థలు నడిపించలేక కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యాసంస్థలను మూసివేశారని, మరికొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు కొత్త గురుకులాలకు అద్దె భవనాలుగా ప్రభుత్వానికి అప్పుజెప్పిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఏది ఏమైనా ప్రభుత్వం స్కాలర్షిప్ ల పై ఒక స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రభుత్వానికి, ప్రవేటు విద్యాసంస్థల యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని తక్షణమే స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**–కౌన్సిలర్ రుక్మాంగాథర్**

కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–మున్సిపాలిటీ పరిధిలో ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమంలో భాగంగా 35 వ వార్డ్ లో కౌన్సిలర్ రుక్మాంగాథర్ బండారి ఆధ్వర్యంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. వార్డు లో ప్రతి ఇంటింటికి వెళ్లి డ్రైనేజీలు ఇల్లల్లో నీలవ ఉన్నవాటిని పరిశీలించారు. ఇళ్లల్లో ఉన్న కూలర్లు, పూల కుండీలు, టైర్లు ,కొబ్బరి బోండాలు, లలో నిల్వ ఉన్న నీటిని తీసివేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ రుక్మాంగాథర్ బండారి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని బండారి కోరారు. వార్డులలో నీరు నిలిచి ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు అదేవిధంగా బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం వల్ల దోమల నివారణ చేయవచ్చు అని తెలిపారు. దోమల వ్యాప్తి చెందకుండా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 35 అవార్డు ఆర్పి రాజ్యలక్ష్మి , సమైక్య కార్యదర్శి జనపరెడ్డి మురళీకృష్ణ , సమైక్య సభ్యురాలు అర్పిలేని లక్ష్మి, తార ,రమణ సమైక్య సభ్యురాలు పాల్గొన్నారు.



# సింగరేణిలో కనీసం కాంట్రాక్టు ఉద్యోగానికి కూడా నోచుకోని ఆదివాసీ నిరుద్యోగులు

- ఆదివాసీల భూములు, వనరులు , ఖనిజ సంపద కావాలి.. కానీ.. ఆదివాసీలు మాత్రం వద్దు
- పేరుకే సింగరేణి ఆదివాసీల ప్రాంతం.. కానీ ఆదివాసీలకు ప్రాధాన్యత ఎక్కడా???
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మణుగూరు సింగరేణి అధికారులు
- తక్షణమే ఇంటర్వ్యూ (డెమో) ఆపకుంటే హైకోర్టు ఆశ్రయించక తప్పదా..



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)–మణుగూరు మండల పరిధిలో సింగరేణి స్కూల్లో జూన్ 28న తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టులకు ధరకాస్తూ చేయగలరని నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. అందుకు తప్పకుండా డెమో (ఇంటర్వ్యూ) ఉంటుందని అధికారులు తెలియజేయడం జరిగింది. కానీ ఎవరికి సమాచారం ఇవ్వకుండా.. ఎటువంటి రిజెక్ టెడ్ లిస్ట్, నోటీస్ బోర్డ్‌లో పెట్టకుండా.. గుట్టుచప్పుడు కాకుండా.. కేవలం సెలెక్టెడ్ క్యాఅందిడేట్స్ కి మాత్రమే అని జులై 12న ఇంటర్వ్యూ చేయడం జరుగుతుంది. అదే సమయంలో ఆదివాసీ నిరుద్యోగులమైన మేము స్వయంగా డెమో ఎలా జరుగుతుందో తెలుసుకుందామని సింగరేణి స్కూల్ వద్దకు వెళితే అక్కడ అంత కూడా.. నాంకెవస్తుగా. డెమో పెట్టినట్లుగా.. వ్యవహరించడం జరిగింది. మేము కొన్ని సమాచారం మేరకు అడిగిన ప్రశ్నలకు అప్పటికప్పుడు 12:20 లకు రిజెక్టెడ్ లీస్ట్ పెట్టడం జరిగింది.. అప్పటికే డెమో అయిపోయే దిశకు వచ్చింది. దీనంతటికి కారణం ఎవరు. ఎవరి స్వలాభం కోసం మిగతా నిరుద్యోగులను రిజెక్టు చేశారు.. దీని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో.. అని ఆందోళనలో నిరుద్యోగులు. ఇప్పటికే ఉద్యోగాలను అమ్ముకున్నట్లు గుసగుసలు. ఈ తాత్కాలిక పోస్టుల పూర్తి వివరాలు అడిగితే జాప్యం వహిస్తున్న సంబంధిత అధికారులు. డెమో (ఇంటర్వ్యూ) పేరుతో నిరుద్యోగులను అవహేళన చేయడం కోసమే లక్షంగా పెట్టుకున్న సింగరేణి అధికారుల వైఖరి. అసలు ఏజెన్సీ ప్రాంతంలో సమతా జడ్జిమెంట్ ప్రకారం ఏం చెబుతుంది, అధికారులు ఏం చేస్తున్నారు. అసలు ఏజెన్సీ చట్టాలపై సింగరేణి అధికారులకు పూర్తి అవగాహన ఉన్నట్టా.. లేనట్టా.. నిరుద్యోగులను నట్టేట ముంచుతున్న సింగరేణి అధికారులు. ఇట్టి విషయమై సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే శుక్రవారం నిర్వహించి డెమోను రద్దు చేసి, హర్హులైన అభ్యర్థులందరికి ఇంటర్వ్యూ (డెమో) నిర్వహించాలని నిరుద్యోగులు కోరుకుంటున్నారు.

## మనస్థాపంతో బాలిక ఆత్మహత్య

సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్)– మండలంలోని గరీబ్ పేట గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది,ఐదవ తరగతి చదువుతున్న బుర్ర లిడియా(12) పది రోజుల క్రితం గురుకులానికి వెళ్లి తీవ్ర జ్వరం రావడంతో ఇంటికి తిరిగి వచ్చింది తిరిగి గురుకులానికి వెళ్లాలని తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపానికి గురైన లిడియా ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తమ కుమార్తె ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.ఈ ఘటనతో గరిబ్ పేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు బాలిక మృతదేహానికి పోస్టుమార్టం జరిపించి విచారణ చేపట్టారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్



కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్ )– నిషేధిత గంజాయిని ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసిన సంఘటన శుక్రవారం జరిగింది. 2 టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం..డొంకరాయి పరిసర ప్రాంతాల్లోని నుంచి టూ టౌన్ పరిధిలోని రుద్రంపూర్ కి నిషేధిత గంజాయిని ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న రుద్రంపూర్ తండాకు చెందిన బోడ శివ, జూలూరుపాడు మండలం కు చెందిన వనమాల వేణు, మరొక మైనర్ లను రామవరం ఎస్సీబీ నగర్ గోధుమ వాగు బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ .1,లక్ష 21వేల 325ల విలువగల 4 కేజీల 900 గ్రాముల గంజాయిని, ఒక బజాజ్ పల్సర్ వాహనము,ఒక సెల్ ఫోన్ ను సీజ్ చేయడం జరిగిందని సీఐ రమేష్ తెలిపారు.

## పాఠశాల ఎదుట నిలుస్తున్న మురుగునీరు

–నిర్లక్ష్యం వహిస్తున్న పారిశుద్ధ్య వ్యవస్థ

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)– మండల లోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం కారణంగా రోడ్లపైకి మురుగునీరు చేరి దుర్వాసన వెదజల్లుతోంది. మండల పరిధిలోని మాచినేని పేట గ్రామంలొ విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే విద్యార్థులు భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పాఠశాలల ఆవరణల్లో గేటు ఎదుట డ్రైనేజ్ నీరు చేరి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమలు కుట్టి పాఠశాలకు వెళ్లే విద్యార్థులు జ్వరాల బారిన పడుతున్నారు. మండల పరిధిలోని మాచినేని పేట తండా పాఠశాల ఎదుట ఈ పరిస్థితి నెలకొంది. పారిశుద్ధ్య లోపం కారణంగా గ్రామస్తులు జ్వరాల బారిన పడుతున్నారు. విష జ్వరాలు ప్రభలుతున్న పంచాయతి అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే డెన్ గ్యూ, మలేరియా విష జ్వరాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు భయ పడుతున్నారు.జిల్లా ఉన్నత అధికారులు దృష్టి సారించి శానిటేషన్, బ్లీచింగ్ పనులు జరిగేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## బలవంతపు రిటైర్మెంట్లు ఆపాలి

– సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

– యుఈఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకిరెడ్డి నరసింహారావు



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – బలవంతపు రిటైర్మెంట్లు ఆపాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యుఈఈయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకిరెడ్డి నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాటికి అంగన్వాడి రిలే దీక్షలు ఏడవ రోజు చేరుకోవడంతో దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహరావు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ పేద ప్రజలకు విద్య అతి చిన్న వయసు పిల్లలకు మొదటి ప్రాథమిక విద్య అంగన్వాడీ కేంద్రంలో అందుతుందని ప్రైమరీ టీచర్స్‌తో సమానం అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ప్రైమరీ టీచర్స్‌తో సమానమని చెప్పిన ప్రభుత్వం ప్రైమరీ టీచర్ కి ఇస్తున్న సమాన జీతం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఐసిడిఎస్ అధికారులు 65 సంవత్సరాలు నిండిన టీచర్లు ఆయాలను తొలగించడం కోసం ఇచ్చిన రిటైర్మెంట్ లెటర్లో ఎటువంటి స్పష్టత లేదని కనీసం అందులో వారిని రిటైర్మెంట్ చేస్తున్నామని పదం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తున్నామని, ఎంతస్తున్నామనేటువంటి సమాచారం కూడా ఆ లెటర్స్‌లో లేదని చాలా గందరగోళంగా రిటైర్మెంట్ ఉత్తర్వులు జారీ చేస్తున్నారని ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షులు వెంకటమ్మ, అంగన్వాడి జిల్లా నాయకులు పి.పద్మ, సరోజ, అశ్విని, రిటైర్మెంట్ అయ్యే వారు జయమ్మ, భాగ్యమ్మ, శాంతమ్మ, వై.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు రూ 12వేలు ఇవ్వాలి

–కమిటీల పేర్లతో రైతు భరోసాను కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– ఉపాధి హామీ కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మోకాళ్ళ రమేష్ డిమాండ్ చేశారుమండలంలో రైతులు ముమ్మరంగా వ్యవసాయ పనులు చేస్తున్న నేపథ్యంలో రైతన్నమంతట వ్యవసాయానికి పెట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఎన్నికల మేనిఫెస్టో ఆరు గ్యారెంటీలలో రైతు భరోసా కార్డ్ అందులో ఒకటి ఉంది కమిటీల పేరుతో కాలయాపన చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ప్రభుత్వం కాలయాపన చేయకుండా రైతులకు తక్షణమే డబ్బులు వేయాలని వ్యవసాయ కూలీలకు కూడా రూ 12వేలు ఇస్తానని చెప్పిన ప్రభుత్వా వ్యవసాయ కూలీలు గుర్తించలేకపోతున్నారు. ఉపాధి కార్మికులంతా రోజు పని చేస్తానే పూట వెళ్లే పరిస్థితి ఉంది. ఉపాధి కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించకపోతే వ్యవసాయ కార్మిక సంఘం మరో ఉద్యమం చేస్తామని రమేష్ డిమాండ్ చేసారు.



# పామాయిల్ గెలలకు మద్దతు ధర కల్పించాలి



-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతు నాయకుల వినతి

అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-ఆయిల్ ఫాం గెలలు కు మద్దతు ధర కల్పించాలని, అశ్వారావుపేట కేంద్రంగా ఆయిల్ ఫామ్ పరిశోధనా, బోధనా కేంద్రం ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్ పామ్ గ్రోయర్స్ సొసైటీ తరపున, తెలంగాణ రైతు సంఘం ఆద్వర్యంలో ఏఐకేస్ జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి నేతృత్వంలో శుక్రవారం హైదరాబాద్ సచివాలయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ రైతుకు స్థిరమైన ఆదాయం ఇవ్వగలిగి, విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తూ చీడపీడలు, ప్రకృతి విపత్తులను కొంతవరకు తట్టుకునే ఆయిల్ పామ్ సాగు తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతూ వస్తున్న .ఇదే క్రమంలో సమస్యలు పెరుగుతున్నాయి కావున రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకొనవలసిన, రైతులు కోరుతున్న కొన్ని అంశాలు వివరించారు. కేంద్ర ప్రభుత్వం క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతులపై దిగుమతి పన్ను పూర్తిగా తొలగించడం వల్ల మన దేశంలో పండిస్తున్న పంటకు 50% పైగా ధర తగ్గి, టన్ను ధర రూ. 13,000 లకు పడిపోయింది. ఆయిల్ పామ్ రైతులను ఆదుకోవాలని కనీసం ఒక టన్ను గెలలకు రూ. 25వేలు మద్దతు ధర దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంతో పాటు మన రాష్ట్రంలో కూడా విస్తరిస్తున్న ఈ పంట సాగు, పరిశ్రమల బహుళ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఆయిల్పామ్ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని, గత ప్రభుత్వంలో ఆయిల్‌ఫెడ్ లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించి, అక్రమాలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని, మన రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్న ఆయిల్ పామ్ సాగుకు ఉపయోగ పడేలా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలకు అనుబంధంగా పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో రిఫైనరీ నిర్మించాలని కోరారు. గత ప్రభుత్వ హయాములో ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట, అప్పారావుపేట ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అయ్యే ముడి పామ్ ఆయిల్ విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం నుండి సి.యస్.ఆర్. ఫండ్స్ ను ఈ ప్రాంతాలలో కాకుండా ఇతర ప్రాంతాలలో ఖర్చు చేశారు. ఇక మీదట ఈ సి.యస్.ఆర్. ఫండ్స్ ను ఈ ప్రాంత అభివృద్ధికి మాత్రమే కేటాయించేలా ఆదేశించాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, నాయకులు మూడ్ శోభన్, కొక్కెరపాటి పుల్లయ్య, తుంబూరు మహేశ్వర రెడ్డి లు ఉన్నారు.

# సింగరేణిలో ఎల్లో కార్డు, రెడ్ కార్డు ఉత్తర్వులను రద్దుచేయాలి

- జీఎల్‌బీకెఎస్ జనరల్ సెక్రటరీ జే.సీతారామయ్య



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి యాజమాన్యం జారీ చేసిన ఎల్లో కార్డు, రెడ్ కార్డు ఉత్తర్వులు నిరంకుశమైనవని, ఈ కార్డులను రద్దు చేయాలని గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియూ) జనరల్ సెక్రటరీ జే.సీతారామయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సర్క్యులర్‌తో కార్మికులు విధి నిర్వహణలో తీవ్ర భయబ్రాంతులకు గురవుతున్నారని వెంటనే ఎల్లో కార్డు, రెడ్ కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అప్రకటిత నిర్బంధం ప్రయోగించే ఈ సర్క్యులర్ రద్దు చేసేందుకు గుర్తింపు, ప్రాతినిథ్య సంఘాలు తమ బాధ్యతను నిర్వర్తించాలన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికులపై తన ఆధిపత్యాన్ని చూపించాటానికి కుట్ర చేస్తుందని, దేశంలో ఏ ప్రభుత్వ రంగసంస్థలో లేనివిధంగా సింగరేణి యాజమాన్యం ప్రమాదాలను సాకుగా చూపుతుందన్నారు తెలిపారు. ఈ ఎల్లో కార్డు,ఎరుపు రంగు కార్డుల పేరుతో కార్మికులను చార్జిషీట్లు, సస్పెండ్ల పేరుతో ఉద్యోగాల నుంచి తొలగించేందుకు కుట్ర పన్నుతుందని ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక చర్య అని అన్నారు. సింగరేణిలో జరిగే వరుస ప్రమాదాలకు శాస్త్రీయ కారణాలు,దానిపై చర్యల నుంచి తప్పించుకొనేందుకు సింగరేణి యాజమాన్యం ఈ సర్కిలర్లను జారీ చేస్తున్నదని విమర్శించారు. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి మీద ఉన్న శ్రద్ధ రక్షణ సూత్రాల అమలుపై లేకపోవడం మూలంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. వెంటనే కార్మికులపై రుద్దె విధంగా ఎల్లో కార్డు, ఎరుపురంగు కార్డుల విధానాన్ని ప్రవేశపెడుతున్నారని ఇది ముమ్మాటికి సరైనది కాదని వెంటనే సర్కులర్ రద్దు చేయాలనీ వారు డిమాండ్ చేశారు.

# కెఎల్‌ఆర్ కళాశాలలో కె.లక్ష్మారెడ్డి 13వ వర్ధంతి

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - కెఎల్‌ఆర్ విద్యాసంస్థల అధినేత దివంగత కె.లక్ష్మారెడ్డి 13వ వర్ధంతిని ఫార్మసి కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, పట్టణ పుర ప్రముఖులు కెఎల్‌ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించి, సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల శ్రీను, సాబీర్‌పాషా, కెఎల్‌ఆర్ బాల్యమిత్రులు పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీలో విద్యావ్యాప్తికి లక్ష్మారెడ్డి కృషి మరువలేదనిదన్నారు. మొదటి నుండి పోరాట పటిమ కలిగిన వ్యక్తిగా ఒకప్పుడు విద్యార్థి సంఘ నాయకుడిగా పేద విద్యార్థుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో అనేక విద్యాసంస్థలు స్థాపించారన్నారు. పేద విద్యార్థులకు విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చి దిద్దిన లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నేటి తరం నడుచుకుంటూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా సిద్దె హుస్సెన్, కొండలరావు ఆద్వర్యంలో కెఎల్‌బూర్ స్మారక గీతాల ఆలపనలు వినిపించారు. ఈటివి గాయకుడు వీరబాబు, రామస్వామి, విద్యార్థి బృందాలు పాల్గొన్నారు ప్రముఖవక్త నరసింహకుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు నాగమణి, గోవిందారెడ్డి, వెంకటేశ్వరెడ్డి, శంకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సింధు, సిద్దార్థ రెడ్డి, డైరెక్టర్లు మురళీప్రసాద్, కాశీవిశ్వనాదం, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు, పట్టణ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.



# నైని బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తాం

-ఒడిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజీ
-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వినతికి స్పందించిన ఒడిస్సా సీఎం
-వెంటనే చర్యలు చేపట్టండి అంటూ అధికారులకు ఒడిస్సా సీఎం ఆదేశాలు





సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- 2015లో సింగరేణి కేటాయించిన ఒరిస్సా రాష్ట్రం అంగుల్ జిల్లాలోని నైని బొగ్గు గనుల్లో తవ్వకాలు చేపట్టడానికి సహకరించాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఒడిస్సా సీఎంను కోరగాఆయన వెంటనే స్పందించారు. నైనీ బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తామని ఒడిస్సా సీఎం భరోసా ఇవ్వడం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ఉన్నతాధికారులకు వెను వెంటనే ఆదేశాలు జారీ చేశారు. నైని బ్లాక్ లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని కోరేందుకు శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారుల బృందంతో కలిసి ఒడిస్సా సీఎంను ఆ రాష్ట్ర సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణికి బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను వివరించారు. 2017 లోనే సింగరేణికి నైని గనులను కేటాయించారు తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద జోషిని కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు. నాడు అందచేసిన వినతి పత్రాల ను అందజేశారు. తాడిచర్ల బ్లాక్, నైని బ్లాక్ లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా గతంలోనే విజ్ఞప్తి చేసినట్టు వివరించారు. నైనీ బ్లాకు లో గనుల తవ్వకానికి పారిశ్రామిక, పర్యావరణ అనుమతులు సైతం వచ్చాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒడిస్సా సీఎంకు వివరించారు. అటవీ, ప్రైవేటు భూములను సింగరేణికి బదలాయించాల్సన అంశం పెండింగ్లో ఉంది, ఈ సమస్య పరిష్కారం అయితే సింగరేణి తవ్వకాలను ప్రారంభిస్తుందని వివరించారు. నైని బ్లాక్లో తవ్వకాలు చేపట్టడం మూలంగా ఒరిస్సా రాష్ట్ర యువకులకు పెద్ద సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో రూ 600 కోట్ల వరకు ఒరిస్సా సర్కార్ కు ఆదాయం సమకూరుతుందని వివరించారు. దేశంలో విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరించడానికి, ప్రభుత్వ సంస్థ సింగరేణి మనుగడకు నైనీ బొగ్గు గనులు అత్యంత ఆవశ్యకమని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ మేరకు అన్ని వివరాలతో కూడిన లేఖను ఒడిస్సా సీఎంకు అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విన్నపం తో ఒడిస్సా సీఎం వెంటనే స్పందించారు. నైని బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి బృందానికి స్పష్టం చేశారు. భూముల బదలాయింపు, విద్యుత్తు, రహదారుల సమస్యలను వెను వెంటనే పరిష్కరించాలని స్థానికంగా ఉన్నత అధికారులకు ఒడిస్సా సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండి బలరాం నాయక్, ఇంధన శాఖ ఓఎస్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలోని పర్సనల్ డిపార్ట్మెంట్ రివ్యూ మీటింగ్



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియా లోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న డిపార్ట్మెంట్ సీనియర్ పిఓలు,వెల్ఫేర్ ఆఫీసర్, సంబంధిత ఉద్యోగులతో కొత్తగూడెం ఏరియా డీజీఎం(పర్సనల్) బి.శివకేశవరావు శుక్రవారం రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ రివ్యూ మీటింగు లో కొత్తగూడెం ఏరియాలో వివిధ మైన్స్, డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న ఉద్యోగుల పర్సనల్ ఫైల్ డిజిటలైజేషన్ (స్కానింగ్) , వారి కుటుంబ సభ్యులు పాస్ పోర్ట్ ఫోటోల స్కానింగ్ లను త్వరితగతన పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది. అలాగే ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సీఎంపిఎఫ్ ఆన్లైన్ ద్వారా సెటిల్మెంట్ చేస్తున్న క్లెయిమ్స్ లు ఎటువంటి జాప్యం జరగకుండా త్వరితగతిన సెటిల్మెంట్ చేయుట కొరకు కావాల్సిన సలహాలు సూచన లను తెలియజేయడం జరిగింది. అలాగే పదవి విరమణ పొందిన ఉద్యోగి సీఎంపిఎఫ్ క్లైమ్ ను ప్రతినెల 10వ తారీఖు లోపు పంపించినట్లయితే వారి సీఎంపిఎఫ్ క్లైమ్ ను ఎటువంటి జాప్యం లేకుండా సెటిల్మెంట్ చేయవచ్చు అని తెలియజేశారు. ఎటువంటి సహకారాలు కావాలన్నా సీఎంపిఎఫ్ ఆఫీస్ వారు, రీజినల్ కమిషనర్ సహకరిస్తారని తెలియజేశారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు కు అప్లై చేసిన ఉద్యోగస్తుల దరఖాస్తులను పంపించినప్పుడు వారి వివరాలు తప్పక తనిఖీ చేసి పంపించాలని అలాగే వారికేమైనా ఛార్జ్ షీట్ ఇచ్చినట్లయితే అవి క్లియర్ చేసి పంపించాలని తెలియజేయడం జరిగింది.

2023 సంవత్సరంలో గైర్హాజరు అయిన ఉద్యోగులస్తులకు ఇచ్చిన ఛార్జ్ షీట్ లను సకాలంలో పూర్తి పూర్తిచేయాలని అలాగే పెండింగ్ లో ఉన్న ఏమైనా ఛార్జ్ షీట్స్ ఉన్నట్లయితే వాటిని కూడా పూర్తి చేయాలని కంపెనీ సిక్ లిస్ట్ లో ఉన్న వారిని వివరాలను అప్డేట్ చేసుకోవాలని తెలియజేశారు.కాంట్రాక్ట్ వర్కర్స్ కు మెడికల్ స్క్రీనింగ్ పరీక్షల వివరాలను అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మిగిలిన కాంట్రాక్ట్ వర్కర్స్ కు కూడా స్క్రీనింగ్ టెస్ట్ చేయవలసిందిగా తెలియజేశారు.అలాగే హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు అధికారులతో సంప్రదించి కాంటాక్ట్ ఉద్యోగులకు కూడా ఇన్సూరెన్స్ కవరేజ్ ఇస్తున్నందున ప్రతి కాంటాక్ట్ వర్కర్ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లో ఖాతా తీసుకోవాలని దానివల్ల జరుగు ప్రయోజనాలను వివరించాలని తెలియజేశారు. అలాగే కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగస్తులను డిపెండెంట్ ఉద్యోగంలో కానీ ప్రమోషన్ ఇంక్రిమెంట్ లలో కానీ ఏమైనా పెండింగ్ ఉన్నట్లయితే వాటిని కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ సంప్రదించి వాటిని క్లియర్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమములో డివైపిఎం. జికేటిసి ఎం.శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓలు ఎం మురళి, కే దేవదాస్, విజయ సందీప్, వి.అజయ్, జి.సంఘమిత్ర , వివిధ విభాగాల సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మా బొగ్గు మాకే - సింగరేణిని ప్రవేట్ పరం కానివ్వం



**-సింగరేణి పరిరక్షణ సమితి కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఆవరణలో సింగరేణి కార్మిక ఎస్ సి డబ్ల్యు యూ, ఏఐటియూసి సంఘాల నాయకులు సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రవేటీకరణ చేయవద్దు అని జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరాన్నియస్.సి.యస్.టి.బి.సి. మైనార్టీ సంఘాల నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి కాదని బొగ్గు బ్లాకులు ప్రవేట్ వ్యక్తులకు ఇవ్వాలని చూడడం నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను మోసం చేయటమే అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు వ్యక్తులకు బొగ్గు బ్లాక్ లను ఇవ్వడాన్ని అంగీకరించమని తెలిపారు. సింగారేణికి బొగ్గు బ్లాకు లు కేటాయించేంతవరకుపోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఊరుకోరని కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలోని బ్లాక్లను సింగరేణి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జే.ఏ.సీ.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు. జోగారావు, బీసీ నాయకులు శంకర్, ప్రసాద్ గౌడ్, రామాచారి, ఎల్. హెచ్. పి. ఎస్. నాయకులు మోహన్ నాయక్, ఎం.ఆర్. పి.యస్.జిల్లా కన్వీనర్ నలగట్ల.వెంకన్న, విశ్వబ్రాహణ సంఘం జిల్లా నాయకులు గజ్జల శంకర్లి తదితరులు పాల్గొన్నారు.

# నూతన న్యాయ చట్టాల పట్ల ఆటో డ్రైవర్లకు అవగాహన

**-ఆటోల్లో సంబంధిత పత్రాలు తప్పనిసరిగా ఉండాలి**
**-సీఐ ఇంద్రసేనారెడ్డి**

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్, చంద్రుగొండ ఆటో అడ్డా వద్ద ఆటో డ్రైవర్లకు నూతన చట్టాలపై జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి అవగాహన కల్పించారు.సిఐ మాట్లాడుతూ ఆటో వాహనానికి సంబంధించిన పత్రాలు ఉండేలా చూడాలని, పరిమితికి మించి ప్రజలను ఆటో లో ఎక్కించవద్దని సూచించారు.మితిమీరిన వేగంతో ఆటో నడిపితే ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ భద్రంగా ప్రయాణికులను వారి గమ్యం స్థానాలకు చేర్చాలని చెప్పారు.నూతన న్యాయ చట్టాలు కఠిన తరంగా ఉన్నందున తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. కొత్త న్యాయ చట్టాల ప్రకారం ట్రాఫిక్ నియమాలను పాటించని వారిపై భారీ జరిమానా విధించే అవకాశం ఉందని సిఐ ఇంద్రసేనా రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దయానంద్, కానిస్టేబుళ్లు సురేష్,రామకృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సంస్థ అబివృద్ధిలో అందరి సహకారం ఉండాలి

**- ఉత్పత్తి అంచనాలపై ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులకు అవగాహన**
**- జిఎంలు బిఆర్.ధీక్షితులు, వీసం కృష్ణయ్య**





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) - సంస్థ అభివృద్ధిలో అందరి సహకారం ఉండాలని జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బిఆర్.ధీక్షితులు, జిఎం (హెచ్ఆర్డి) వీసం కృష్ణయ్యలు తెలిపారు. శుక్రవారం ఇల్లందు క్లబ్లో కార్పొరేట్ హెచ్ఆర్డి అండ్ ఐఆర్పిఎం డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులకు, అధికారుల సంఘం నాయకులకు సంస్థ స్థితి గతులు, ప్రాజెక్టులు, భవిష్యత్ ఉత్పత్తి ప్రణాళికలపై అవగాహన కల్పించుట కొరకు ఒక్క రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిఎంలు మాట్లాడుతూ సంస్థ సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్.బలరామ్, డైరక్టర్ ఎన్.వి.కే.శ్రీనివాస్ ఆదేశాల మేరకు సంస్థ అభివృద్ధిలో అందరి సహకారం ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అనంతరం జిఎం(పి అండ్పి) కే.సాయిబాబు సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఉన్న భూగర్భ, ఉపరితల గనుల ఉత్పత్తి, ఉత్పాదకత, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని ఉత్పత్తి ని పెంచుకోవాలన్నారు. బొగ్గు ఉత్పత్తి లోనే కాకుండా థర్మల్, సౌర, పంప్డ్ స్టోరేజ్ విధ్యుత్ ఉత్పత్తి, ఇతర రంగాలలో కూడా వ్యాపార విస్తరణ చేసినప్పుడే ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొని భవిష్యత్ లో సింగరేణి సంస్థ మనుగడ ఉంటుందన్నారు. అదే విధముగా ఎంఎండిఆర్ యాక్ట్-1957 పై అవగాహన కల్పించారు. జిఎం (ఎంఎస్) టి.సురేష్బాబు 2023-24 ఆర్థిక సంవత్సరంలో భూగర్భ, ఉపరితల గనుల పనితీరు గురించి ఏరియా వారీగా వివరిస్తూ, ప్రతి ఒక్కరూ 8 గంటలు పని చేస్తూ యంత్రాల సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగోంచుకొని బొగ్గు ఉత్పత్తిని పెంచాలని, ఉద్యోగులు గైర్హాజరు లేకుండా తమ విధులకు హాజరయ్యేలాగా యూనియన్ ప్రతినిధులు చైతన్య పరిచి గైర్హాజరు శాతాన్ని తగ్గించాలని తెలిపారు. ప్రతిఒక్కరూ సంస్థ అభివృద్ధికి స్వచ్ఛంధముగా ముందుకు వచ్చి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని పెంచటానికి కృషి చేయాలని తెలిపారు. జిఎం (ఎఫ్అండ్ఏ) ఎం.సుబ్బారావు సంస్థ యొక్క ఆర్థిక స్థితి గతులను, ఉత్పత్తి పెంచుకొని ఆర్థికముగా మరింత బలోపేతం చేసుకొనవలసిన అవసరాన్ని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిఎం(హెచ్ఆర్డి) వీసం కృష్ణయ్య, గుర్తింపు సంఘం(ఏఐటియూసి), ప్రాతినిధ్య సంఘం(ఐఎన్టియూసి), బిఎంఎస్, హెచ్ఎంఎస్, సిఐటియూ, టిబిజికేఎస్, సిఎంఓఏఐ సంఘం ప్రతినిధులు, నాయకులు, ఏజిఎం(ఐఈ) సిహెచ్.వెంకయ్య, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణలు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్స్ అండ్ ఫ్యూచర్ ప్రొడక్షన్ ప్రొజెక్షన్స్ ఫర్ యూనియన్ డెల్గేట్స్ కార్యక్రమం

**-పాల్గొన్న ఐఎన్టియుసి నాయకులు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి ఎల్లందు గెస్ట్ హౌస్ లో ప్రాజెక్ట్స్ అండ్ ఫ్యూచర్ ప్రొడక్షన్ ప్రొజెక్షన్స్ ఫర్ యూనియన్ డెల్గేట్స్ అనే కార్యక్రమం హెచ్ ఆర్ డి, పర్సనల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి యూనియన్ అధినాయకత్వం ఆదేశాలతో ఐఎన్టియుసి నాయకులు కొత్తగూడెం, మణుగూరు, కార్పొరేట్, ఇల్లందు నాయకులు ఎండి రజాక్, పీతంబర్రావు, కృష్ణంరాజు, నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది. సింగరేణి స్థితిగతులు, కొత్త ప్రాజెక్ట్స్, ప్రొడక్షన్, ఫైనాన్స్, కార్మికుల సంక్షేమం అభివృద్ధి అంశాలపై రాబోవు కాలంలో సింగరేణి పరిస్థితి ఎలా ఉంటుంది. అందరి సహకారంతో సింగరేణి ఎలా ముందుకు తీసుకెళ్లాలి, యూనియన్ డెలిగేట్స్ తో పాటు కార్మికులకు, సూపర్వైజర్ కు అధికారులకు అవగాహన కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయం పర్సనల్ బి.ఆర్ .దీక్షితులు, జిఎం హెచ్ఆర్డి వి . కృష్ణయ్య, ప్రాజెక్టు ప్లానింగ్ జిఎం సాయిబాబా, జి ఎం. ఎంఎస్, టి. సురేష్ బాబు, జిఎం ఫైనాన్స్ అకౌంట్స్ ఎం. సుబ్బారావు మాట్లాడుతూ సింగరేణి కంపెనీ భావితరాల భవిష్యత్తు కోసం సేఫ్టీ తో కూడిన బొగ్గు ఉత్పత్తి తో పాటు, ఇతర రంగాల వైపు కూడాఅవసరం ఉందని వివరించడం జరిగింది. అధికారులు ఎం.సత్యనారాయణ, రాజగోపాల్, శంకర్ రెడ్డి, వెంకయ్య, ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

